




www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

బుధవారం 06 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 220 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఆరు గ్యారెంటీలపై సమాధానం చెప్పండి: బండి

రాజన్న సిరిసిల్ల,నవంబర్ 5(అక్షరంన్యూస్)

రాహుల్ గాంధీకి ఆరు గ్యారంటీలపై సమాధానం చెప్పే దమ్ముందా అని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి కులగణన సంప్రదింపుల సమావేశానికి రాహుల్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆయన రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రుద్రంగిలో మీడియాతో మాట్లాడారు. ఏం సాధించాని మహారాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ యాడ్స్ ఇస్తుందన్నారు.

## కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం

- నష్టపోతున్న కులాలకు ప్రాతినిధ్యం దక్కుతుంది
- కులగణన అవసరాన్ని పార్లమెంట్‌లోనే ప్రస్తావించా
- కులగణనపేరు చెప్పగానే దేశ విభజనపేరుతో విమర్శలు
- కులగణన పేరు చెబితేనే ప్రధాని మోడీ విమర్శలు
- దేశానికి ఆదర్శంగా నిలవబోతున్న తెలంగాణ కులగణన
- హైదరాబాద్ సదస్సులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, నవంబర్5** అక్షరంన్యూస్)
కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్షనేత రాహుల్ అన్నారు. కులాల వారీగా జనాభా లెక్కిస్తే తరాలుగా నష్టపోతున్న వారికి తగిన ప్రాతినిధ్యం దొరుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కులగణన గురించి ప్రస్తావించగానే దేశాన్ని విభజించేస్తున్నామని

➤ మిగతా 2వ పేజీలో..

## రాష్ట్రంలో మరోమారు సమగ్ర సర్వే

- నేటి నుంచే వివరాల సేకరణకు రంగం సిద్ధం
- ఆస్తులు అప్పులు మొదలు కుటుంబ వివరాల సేకరణ
- వివరాలన్నీ గోప్యంగా కంప్యూటరీకరణకు చర్యలు





**హైదరాబాద్, నవంబర్5** అక్షరంన్యూస్)
రాష్ట్రంలో సమగ్ర కుటుంబ సర్వేను ఈ నెల 6వ తేదీ నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. సర్వేలో భాగంగా ఇంటింటికీ వెళ్లి మొత్తం 56 ప్రధాన ప్రశ్నలు వేస్తారు. వాటిలో కొన్నింటికి ఉప ప్రశ్నలు వేసి ప్రతి కుటుంబం నుంచి సమగ్రంగా సమాచారాన్ని సేకరించాలని ప్రభుత్వం గణకులకు నిర్దేశిరచింది. సర్వేలో కుటుంబ యజమాని, సభ్యుల వివరాలను నమోదు చేయడంతో పాటు కుటుంబంలోని ప్రతిఒక్కరి ఫోన్ నంబరు, వారుచేసే వృత్తి లేదా ఉద్యోగ వివరాలను సేకరిస్తారు.
ఇందులో భాగంగా ఆస్తులెన్ని.. అప్పులెన్ని.. ఆదాయమెంత.. ఇంట్లో ఎంతమంది ఉంటారు.. ఎవరైనా విదేశాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లారా.. ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఇలా మొత్తం 75 రకాల ప్రశ్నలతో గణకులు వివరాలను సేకరించేలా ప్రశ్నావళిని రూపొందించారు. ఉన్నత చదువు లేదా ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి లేదా ఇతర అవసరాలకు వెళ్లారా.. అని కుటుంబ యజమానిని గణకులు అడుగుతారు. విదేశాల్లో యూకే, అమెరికా, గల్ఫ్, ఆస్ట్రేలియా, కెనడాలతో పాటు ఐరోపా దేశాలకు వెళ్లినట్లు చెబితే ఒక్కో

➤ మిగతా 2వ పేజీలో..

## ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

- కాంగ్రెస్ ప్రభుత్వంతో అన్ని వర్గాల్లోనూ ఆందోళన
- ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, నవంబర్5** అక్షరంన్యూస్)
మార్పు, మార్పు అనుకుంటూ అందరి కొంపలు పుచ్చుకున్నారు... ఈ కాంగ్రెసోళ్లు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకునే దుస్థితి వచ్చిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిని తీసుకొచ్చింది. దాదాపు ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉందని కేటీఆర్

➤ మిగతా 2వ పేజీలో..

## సరస్వతీ ప్లాంట్ భూములకు రక్షణ

- బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- పవర్ ప్రాజెక్ట్ పేరుతో 400 ఎకరాల అటవీభూముల స్వాధీనం
- డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ భరోసా



**నరసరావుపేట, నవంబర్ 5** అక్షరంన్యూస్)
వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కుటుంబానికి చెందిన సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ భూములకు సంబంధించిన బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. మంగళవారం పల్నాడు జిల్లాలోని మాచవరం మండలం.. వేమవరం, చెన్నాయపాలెం గ్రామాల్లోని సరస్వతి పవర్ ప్లాంట్ భూములను ఆయన పరిశీలించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ హయాంలో ఈ సరస్వతి పవర్ ప్రాజెక్ట్ తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో 400 ఎకరాల అటవీ భూములుంటే.. వాటిని రెవెన్యూ భూములుగా మార్చేసి లాక్కున్నారని పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా మండిపడ్డారు. 2009లో

➤ మిగతా 2వ పేజీలో..

## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో 36 మంది మృతి

- ఏడునెలల్లో 600 మందికిఫుడ్ పాయిజనింగ్.. • గురకుల పాఠశాలల్లో కనీస వసతులు మృగ్యం.. • ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, నవంబర్ 5** అక్షరంన్యూస్)
ఇప్పటి వరకు ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు వివిధ కారణాలతో చనిపోయారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. 36 మంది విద్యార్థుల మరణాలు అంటే చిన్న విషయం కాదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. దాదాపు 600 మంది విద్యార్థులు ఈ ఏడు నెలల్లో ఫుడ్ ఫాయిజనింగ్ బారిన పడ్డారని.. అంతేకాకుండా పాములు, ఎలుకల కాట్లకు గురవుతున్నారన్నారు. నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గురుకుల పాఠశాల బాలికలను హరీష్‌రావు మంగళవారం పరామర్శించారు. కొమరం భీం జిల్లా వాంకిడి మండల గిరిజన బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో ఫుడ్‌పాయిజన్‌తో 60 మంది బాలికలు అస్వస్థతకు గురవగా.. వారిలో ముగ్గురు విద్యార్థినిల పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. చికిత్స పొందుతున్న విద్యార్థినిల్లో ఒకరు వెంటీలేటర్‌పై చావుబతుకుల మధ్య కొట్టమిట్టాడుతున్నారని అన్నారు. ధైర్యంగా ఉండాలని విద్యార్థినిల తల్లిదండ్రులకు చెప్పానన్నారు. గత పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో తల్లిదండ్రుల నమ్మకాన్ని పోగొట్టే విధంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో పరిస్థితులు

➤ మిగతా 2వ పేజీలో..

## రాహుల్ మాట ప్రకారం కులగణన

- సామాజికన్యాయం రాహుల్ ఆశయం
- కులగణన సదస్సులో సిఎం రేవంత్ వ్యాఖ్య



**హైదరాబాద్, నవంబర్5** అక్షరంన్యూస్)
భారత్ జోడో యాత్ర ఎంతో మందిని కదిలించిందని కులగణన సంప్రదింపుల సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కులగణన చేస్తున్నామని అన్నారు. ఇందిరా గాంధీ 'గరీబ్ హఠావో' అనే నినాదంతో చరిత్రలో నిలిచారని సీఎం గుర్తుచేశారు. ఇప్పుడు రాహుల్ సామాజిక న్యాయం పేరుతో ఇచ్చిన పిలుపుతో ముందుకు కదులుతున్నామని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో కులగణన చారిత్రకం కాబోతోందని, రాహుల్ గాంధీ నేతలకు మాట ఇస్తే అది శాసనమని రేవంత్ చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో కులగణనపై ముందుకెళ్తున్నామని, కులగణన చేసి తెలంగాణ దేశంలో ఆదర్శంగా రాష్ట్రంగా నిలవబోతోందని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగంలో చెప్పారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి కుల గణన సర్వే ప్రభుత్వం బాధ్యతగా భావించిందన్నారు. పౌరసమాజం నుంచి సూచనలు తీసుకోవడానికి రాహుల్ గాంధీ ఇక్కడకు రావడం గొప్ప విషయమని, ఈ నిర్ణయం తీసుకోవాలంటే గుండె ధైర్యం కావాలన్నారు. సామాజిక బాధ్యత, సమాన అవకాశాలు ఇవ్వాలన్న ఆలోచనతో

## కులగణన ద్వారా అన్ని కులాలకు న్యాయం

**మొదటిపేజీ తరువాయి..** ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పి కొట్టారు. తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శంగా నిలవబోతున్నదని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ కేంద్రంలో కులగణనకు సంబంధించి పౌరహక్కులు, మేధావులతో నిర్వహించిన సభలో రాహుల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహా పలువురు మంత్రులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశసంపద సమానంగా పంచాలంటే..దేశం మొత్తం కులగణన సర్వే చాలా కీలకం అన్నారు. కులగణన సర్వే ఎందుకు కీలకమో వివరించారు. దేశంలో కుల వివక్ష కొనసాగుతుందని.. కులం విషయంలో ఓ విజన్ తో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని మతాలపై మన విజన్ తో వెళ్లడం తప్పనిసరి అన్నారు. దేశాన్ని విభజించే కుట్ర చేస్తున్నానని ప్రధాని మోదీ అంటున్నారు.. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడం అవుతుందా అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. కుల గణన సర్వే ద్వారా కులాల లెక్క తెల్చవచ్చు.. దేశవ్యాప్తంగా కులగణనపై పార్లమెంట్ చర్చపెట్టింది తానేనని రాహుల్ గాంధీ అన్నారు. భారతదేశంలో కులవ్యవస్థ చాల బలంగా ఉందని అన్నారు. ఇది కాదనలేని వాస్తవమని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ అనేది కనిపించదని చెప్పారు. కులగణన ద్వారా ఏళ్లుగా నష్టపోతున్న వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. కుల వ్యవస్థ అన్ని రంగాల్లో ఉందని.. రాజకీయ, న్యాయ వ్యవస్థలోనూ అది బలంగా పాతుకుపోయిందని చెప్పుకొచ్చారు. కుల వ్యవస్థ అనేది కొంత మంది ఆత్మ విశ్వాసం దెబ్బతీస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వల్ల యువత సైతం ముందుకు వెళ్లలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. తెలంగాణలో జరిగే కులగణన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు. కులగణనలో ఏ ప్రశ్నలు అడగాలనేది అధికారులు నిర్ణయించకూడదని, సామాన్యులే నిర్ణయించాలని చెప్పారు. కులవివక్ష, కులవ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయన్నారు. దేశంలో కుల వ్యవస్థ, కుల వివక్ష ఉందని అంగీకరిద్దాం. నేను దేశాన్ని విభజించే ప్రయత్నం చేస్తున్నానని ఆరోపణలు చేస్తున్నారు. దేశం గురించి నిజం చెబితే దేశాన్ని విభజించడమా? కులగణన ద్వారా దళితులు, ఓబీసీలు, మహిళల సంఖ్యపై స్పష్టత వస్తుంది. కులగణన తర్వాత ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులున్నాయో తెలుసుకుందాం. కులగణన చేస్తామని పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పాను. రిజర్వేషన్ల పరిమితిని తీసేస్తాం అని రాహుల్ గాంధీ అన్నారు. బుధవారం నుంచి కులగణన ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ప్రాథమిక పాఠశాలలకు సర్కార్ ఒంటిపూట బడులను ప్రకటించింది. దేశవ్యాప్తగా ఇప్పటికీ అన్ని రంగాల్లో కుల వివక్ష ఉందన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించడానికి కులగణన అవసరం అన్నారు. ఏ వ్యవస్థలో ఎంత మంది ఓబీసీలు ఉన్నారో తెలియాల్సిఉందన్నారు. కులగణనతో అభివృద్ధి , రాజకీయ స్థితిగతులు మారుతాయని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. తాను దేశవ్యాప్తంగా పర్యటించినప్పుడు దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో కుల వివక్ష ఉందని తాను గుర్తించానని అన్నారు. అగ్రకులాలకు ఎప్పుడూ కుల వ్యవస్థ కనిపించదన్నారు. కుల వివక్ష కారణంగా ఇతర కులాల వారు అవకాశాలు కోల్పోతున్నారని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే యాభై శాతం రిజర్వేషన్లను ఎత్తి వేస్తామని కులగణన ద్వారా సమానంగా అందరికీ అవకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ఈ విషయంలో తాను అందరికీ అవకాశం కల్పిస్తానన్నారు. దేశంలోని అన్ని వ్యవస్థల్లో కుల వివక్ష ఉందన్నారు. రాజకీయ న్యాయవ్యవస్థల్లో ఉందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దేశంలోని పారిశ్రామికవేత్తల్లో ఎస్సీ, ఎస్టీ, గిరిజన కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని ప్రతిభ ఉన్నప్పటికీ వారికి పాలనా వ్యవస్థలో భాగస్వాములయ్యే అవకాశం రావడం లేదన్నారు. అందువల్లే తాము కులగణన చేపట్టామని చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపడుతున్న కులగణన అంటే అది కేవలం కులాల లెక్కలు కాదు. ప్రభుత్వ విధానాల రూపకల్పనకు పునాది అని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు. మేము దేశాన్ని చీల్చాలని ప్రయత్నం చేస్తున్నాం అంటున్నారని...దేశంలో సంపదను ఎవరి వాటా వారికి ఇవ్వడం దేశాన్ని చీల్చడమా అని రాహుల్ ప్రశ్నించారు. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రశ్నలు తయారు చేయాలని రాహుల్ సూచించారు. కులగణన చేసినంత మాత్రాన సరిపోదు. వివిధ కులాల మధ్య సంపద పంపిణీ ఎలా ఉందో అధ్యయనం చేయాలి. అదేవిధంగా బ్యూరోక్రసీ, జ్యుడిషియరీ, మీడియాలో ఓబీసీలు, దళితులు, కార్మికుల భాగస్వామ్యం ఎంతుందో కూడా తెలుసుకోవాల్సి ఉందన్నారు. అందుకే కులగణన చేపట్టామన్నారు. కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్సంగా ఉంటుందని ఈ విషయంలో తాను తెలంగాణ నాయకత్వాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. రాహుల్ గాందీ కార్యక్రమానికి ప్రముఖులైన ఆహ్వానితుల్ని మాత్రం సమావేశంలోకి ఆహ్వానించారు. ఈ సమగ్ర కుటుంబ సర్వే ఎవరు చేస్తారు, ఎలా చేస్తారు అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. స్కూలు టైమింగ్స్ పూర్తయ్యాక ఉపాధ్యాయులు రోజుకు 5 నుంచి 7 ఇళ్లల్లో సమగ్ర సర్వే చేయనున్నారు.

## కాంగ్రెస్ పాలనలో గురుకులాల్లో 36 మంది మృతి

**మొదటిపేజీ తరువాయి.** మౌలిక సదుపాయాలన కల్పనలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. కరెంట్ షాక్‌లు కూడా కామన్ అయిపోయాయన్నారు. ఇటీవలనే మెదక్ హవేలీ ఘన్ పూర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో పిల్లలకు కరెంట్ షాక్ తగిలి హాస్పిటల్‌లో చేరాల్సి వచ్చిందన్నారు. ఈ విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ దున్నపోతు మీద వాన పడ్డట్లు సర్కార్ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం, మంత్రులు మహారాష్ట్ర ,ఝార్ఖండ్ ఎన్నికల బిజీగా ఉన్నారని.. రెసిడెన్షియల్ స్కూళ్ల పై పట్టించుకునే తీరిక వారికి లేదన్నారు. రెసిడెన్షియల్ ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితిపై అప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం కాదు.. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. 36 మంది రెసిడెన్షియల్ విద్యార్థుల మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలే అని ఆరోపించారు. ఈ మరణాలపై ప్రభుత్వంలో ఏ స్థాయిలోనూ సమీక్షలు జరగడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో 1023 ప్రభుత్వ గురుకులాలు ఏర్పాటు అయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి లక్షా 20 వేల రూపాయలు కేసీఆర్ వెచ్చించారని తెలిపారు. కేసీఆర్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఎవరెస్టు స్థాయికి పెంచితే.. రేవంత్ రెడ్డి రెసిడెన్షియల్ స్కూళ్లలో ఎలుకలు విద్యార్థులను కరిచే స్థాయికి తీసుకుపోయారని ఎద్దేవా చేశారు. విద్యార్థులు జబ్బు పడితే కనీస మందులు అందుబాటులో లేవన్నారు. విద్యార్థులు పడుకునేందుకు కనీసం మంచాలు లేవన్నారు. రెసిడెన్షియల్ స్కూళ్లకున్న పేరును పాడు చేయొద్దని హరీష్‌రావు పేర్కొన్నారు.

# రాష్ట్రంలో మరోమారు సమగ్ర సర్వే

**మొదటిపేజీ తరువాయి..** దేశానికి ఒక ప్రత్యేక కోడ్ నమోదు చేస్తారు. మరే దేశానికి వెళ్లినా ఇతర దేశం అనే కోడ్ నమోదు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణ నుంచి ఎందరు వలస వెళ్లారు.. ఏ కారణంతో బయటకు వెళ్లారనే సమగ్ర సమాచారం సేకరించడానికి ఈ ప్రశ్నలు రూపొందించినట్లు తెలుస్తోంది. ప్రజలు తీసుకున్న రుణాలపై ప్రత్యేకంగా మూడు ప్రశ్నలు అడుగుతారు. గత ఐదేళ్లలో ఏమైనా అప్పులు తీసుకున్నారా.. ఎందుకు తీసుకున్నారు.. ఎక్కడి నుంచి రుణం పొందారు.. అనే ప్రశ్నలను ప్రతి కుటుంబాన్ని అడగాలని నిర్ణయించారు. బ్యాంకులు, స్వయంసహాయక సంఘాల నుంచే కాకుండా వడ్డీ వ్యాపారుల నుంచి తీసుకున్నారా అనే వివరాలను కూడా చెప్పాలి. కుటుంబ సభ్యులందరి స్థిర, చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. చరాస్తుల వివరాలను వేర్వేరుగా నమోదు చేస్తారు. వీటిలో బైకు, స్కూటర్, సొంత అవసరాలకు వాడే కారు, కిరాయికి తిప్పుతున్న కారు వంటివి ఉన్నాయా? వాషింగ్ మిషన్, ఫ్రిజ్, ఏసీ, టీవీ, స్మార్ట్‌ఫోన్ ఇలా మొత్తం 18 రకాల చరాస్తుల వివరాలన్నీ చెప్పాలి. ఒక కుటుంబంలోని సభ్యులందరికీ కలిపి ఇవన్నీ ఎన్ని ఉన్నాయి.. వాటి విలువ ఎంత అనేది తెలపాలి. మీ ఇల్లు ఎన్ని గజాల్లో.. ఏ ప్రాంతంలో ఉంది? ఇంటిలో ఉన్న మొత్తం గదులెన్ని.. బాత్‌రూం, మరుగుదొడ్డి ఉన్నాయా ఇలాంటి వివరాలన్నీ చెప్పాలి. మీకు ఎంత భూమి, ఎన్ని ఎకరాల్లో ఉంది.. అది పట్టా భూమా? లేదా ప్రభుత్వం ఇచ్చిన ఎసైన్డ్ లేదా పట్టాలేని అటవీ భూమా.. వంటి వివరాలు కూడా సేకరిస్తారు. గత ఐదేళ్లలో ఏమైనా సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారా? ఆ పథకాల పేర్లు ఏమిటి? వంటి వివరాలు సేకరిస్తారు. కుటుంబంలో ఎవరైనా ప్రజాప్రతినిధిగా ఎన్నికయ్యారా.. ఎన్నికైతే రిజర్వేషన్‌లోనా, ఎన్ని పర్యాయాలు అనేది చెప్పాలి. రాష్ట్రపతి, ప్రధాని తప్ప మిగతా ఏ హోదాలో ప్రజాప్రతినిధిగా పనిచేసినా వివరాలు చెప్పాలి. వార్డు సభ్యుడి నుంచి కేంద్రమంత్రి, గవర్నర్, సీఎం దాకా ఏ పదవి పొందినా సరే నమోదు చేయించాలి.సర్వే సమయంలో గణకులు కుటుంబాల నుంచి స్పష్టమైన సమాచారాన్ని తీసుకోవాలి. ప్రతి ఇంట్లో నివసించే కుటుంబసభ్యుల సంఖ్య తీసుకోవాలి. సర్వే ఫారంలో ఇంటి నంబరు, యజమాని పేరు వంటి వివరాలు నమోదు చేయాలి. సర్వే పూర్తయిన ఇంటిగోడపై స్టిక్కర్ అతికించాలి. సర్వే చేసిన తర్వాత ఫారాల్లో నమోదు చేసిన వివరాలను కంప్యూటర్లో నిక్షిప్తం చేయాలి. ఈ ప్రక్రియ చాలా కీలకం. డేటాఎంట్రీ సమర్థంగా నిర్వహిస్తేనే విశ్లేషణ కచ్చితత్వం సాధిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రణాళికశాఖ జిల్లా, మండలాల్లో అవసరమైన డేటాఎంట్రీ ఆపరేటర్లను గుర్తించి, వారికి శిక్షణ పూర్తిచేసింది. ప్రతిరోజూ గణకులు తీసుకువచ్చిన వివరాల్ని నమోదు చేయాలని స్పష్టమైన ఆదేశాలిచ్చింది. ఆపరేటర్లు నమోదు చేస్తున్న వివరాలను సూపర్‌వైజర్ స్థాయి అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంటారు.సర్వే సమయంలో కుటుంబం నుంచి తీసుకున్న సమాచారం విషయంలో గోప్యత పాటించాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయాన్ని గణకులు ముందుగానే యజమానికి వివరిస్తారు. ఎక్కడా ఈ సమాచారం బయటపెట్టరని హామీ ఇస్తారు. ఫారంలోని వివరాలన్నీ నింపిన తర్వాత వాటిని జాగ్రత్తగా భద్రపరుస్తారు. గణకులు వివరాలను డేటాఎంట్రీ కేంద్రంలోని ఆపరేటర్‌కు ఇచ్చి వాటిని పూర్తిచేయిస్తారు. ఆ సమయంలోనూ ఫారాలను గోప్యంగా ఉంచడంతో పాటు ఆ డేటాను ఇతరులతో పంచుకోకుండా జాగ్రత్త వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. రోజువారీ నిర్వహించిన సర్వే వివరాలు, పురోగతిని సాయంత్రం 6 గంటల్లోపు ప్రణాళికశాఖకు పంపించాలి.రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే అంటే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయడానికి శాసనసభ తీర్మానం మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అవసరమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు మెరుగు పరిచేందుకు, అన్నివర్గాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించనున్నట్లు తెలిపింది. ఈ సర్వేకు ప్రణాళికశాఖ నోడల్ విభాగంగా వ్యవహరిస్తోంది. జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ సర్వే జరగనుంది. జిల్లా, మండల నోడల్ అధికారులు.. ఎన్యూమరేషన్ బ్లాక్(ఈబీ)ల గుర్తింపు, గణకుల నియామకం, ఇళ్ల జాబితా, డేటా ఎంట్రీతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాల్సి ఉంటుంది. సెన్సెస్ డైరెక్టరేట్ నుంచి ఈబీ మ్యాపులు తీసుకోవడం, లేనిప్రాంతాల్లో కొత్తవాటిని రూపొందించాల్సి ఉంటుంది. దాదాపు 80 వేల మంది ఉద్యోగులు సర్వేలో పాల్గొంటారు. వీరిలో విద్యాశాఖ నుంచి 48,229 మంది ఉంటారు. ఉపాధ్యాయులే కాకుండా ఇతర కేటగిరీల ఉద్యోగులను సైతం వీలును బట్టి సర్వేకు వినియోగిస్తారు.సర్వే చేయడానికి ఇళ్లను ఈబీలుగా విభజిస్తారు. ఒక గ్రామంలో కనీసం 175 కుటుంబాలుంటే మొత్తంగా దాన్ని ఒకే ఈబీగా నిర్ణయించి ఒక గణకుడికి అప్పగిస్తారు. అంతకన్నా ఎక్కువ కుటుంబాలుంటే వాటిని చిన్న యూనిట్లుగా.. కనీసం ఒక్కో ఈబీలో 150 ఇళ్లు ఉండేలా విభజించి గణకులను నియమించి సర్వేను సకాలంలో పూర్తిచేస్తారు. ఈ నెలాఖరుకల్లా సర్వే పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఆటో డ్రైవర్లూ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి

**మొదటిపేజీ తరువాయి..** ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరా పార్క్ వద్ద ఆటో డ్రైవర్ల మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఆటోడ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎన్నడూ అనుకొలే దన్నారు. గత పదేళ్లలో కేసీఆర్ హయాంలో అభివృద్ధి ఫలాలు అనుభవించామని రోజుకు దాదాపు రూ. 2 వేలు సంపాదించే పరిస్థితి ఉండేదని ఆటో డ్రైవర్లు చెప్పారు. ఇప్పుడు రూ. 200 నుంచి రూ. 300 కూడా సంపాదించలేని పరిస్థితి వచ్చిందని ఆటోడ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. గతేడాది రాహుల్ గాంధీ వచ్చి ఆటో ఎక్కి ఆటో డ్రైవర్ల సమస్యలు తీరుస్తానని రంగుల కల చూపించారు. నెలకు వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మనం మంచి కార్యక్రమాలకు వ్యతిరేకం కాదు. మహాలక్ష్మి పేరుతో మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నారు. వాటిని ఇవ్వాలని కోరుతున్నాం. కానీ గత 11 నెలల్లో వీళ్లు చెప్పిన దానికి చేసిన దానికి ఎంత తేడా ఉందో?ఏం మార్పు వచ్చిందో ఒక్కసారి ఆలోచించాలని ఆటో అన్నలను కోరుతున్నాని కేటీఆర్ పేర్కొన్నారు. రైతులు, నేత కార్మికులు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు ఈ ప్రభుత్వం వచ్చాక ప్రారంభ మయ్యాయి.ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకోలేదన్నారు. శాసన సభలో ఆత్మహత్యలు చేసుకున్న వారి పేర్లతో సహా మేము చెప్పాం. వాళ్ల కుటుంబాలను కూడా ఆదుకోలేదు. ఉచిత బస్సు ప్రయాణానికి మేము వ్యతిరేకం కాదు. కానీ మీరు ఆటో డ్రైవర్లకు ఇస్తా అన్న నెలకు వెయ్యితో పాటు రూ. 5 వేలు నెలకు ఇవ్వాలని కోరుతున్నా. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డును వచ్చే శాసనసభ సమావేశాల్లో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించాలి. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్‌ను ఆటో డ్రైవర్లు కావాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఈ డిమాండ్‌ను నెరవేర్చాలి. మా ప్రభుత్వం తెచ్చిన ఇన్సూరెన్స్‌ను తీసివేసే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. అది సరికాదు. కేంద్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇబ్బంది పెట్టేలా చట్టం చేసింది. అది కూడా రద్దు చేయాలి. గతంలో కాంగ్రెస్ పార్టీ మీకు చాలా హామీలు ఇచ్చి?మీ నోట్లో మట్టి కొట్టింది. రాహుల్ గాంధీ చెప్పిన తియ్యని, కమ్మని మాటలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముంది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఆటో డ్రైవర్లు ఇక్కడకు ఎక్కువ మంది రాకుండా పోలీసులు ప్రయత్నం చేశారు. దయచేసి పోలీసులు అలా చేయవద్దు. ఎందుకంటే మిమ్మల్ని మీతోనే కొట్టించే పరిస్థితి తీసుకువచ్చారు. పోలీసులు డ్యూటీలు చేయండి. కానీ పేద వాళ్ల పట్ల దయతో ఉండండి. సెక్యూరిటీ లేకుండా బయటకు వెళితే రేవంత్ రెడ్డిని తన్నే పరిస్థితి ఉంది. అందుకే ఆయనకు భయం పట్టుకుంది. నల్గొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉన్న కాంగ్రెస్ పార్టీ సభలో కాంగ్రెస్ నాయకుడే మనం బయటకు వెళితే తన్నే పరిస్థితి ఉందని చెప్పాడు. మనం ఇచ్చిన హామీలు ఒక్కటి నెరవేర్చలేదని చెప్పాడు. రేవంత్ రెడ్డికి పోలీసుల మీద కూడా నమ్మకం లేక సెక్యూరిటీలో నుంచి బెటాలియన్ పోలీసులను తీసేశారు. నిరుద్యోగులు, రైతులు, వృద్ధులు, మహిళలు అందరినీ కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా, జైల్లో పెట్టినా సరే ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల కోసం పోరాడతాం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని మనం కోరుతున్నాం. కార్మికుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి పోరాటం చేయాల్సిన అవసరముంది. మీ తరఫున శాసనసభలోనూ మేము పోరాటం చేస్తాం. మీడియా కూడా భయపడకుండా పోరాటం చేసే వాళ్ల సమస్యలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నానని కేటీఆర్ తెలిపారు.

# సరస్వతీ ప్లాంట్ భూములకు రక్షణ

**మొదటిపేజీ తరువాయి..** ఈ భూములను 30 ఏళ్లకు లీజుకు తీసుకుని.. మళ్లీ వాటిని 50 ఏళ్లకు పెంచారని చెప్పారు. తాము పరిశ్రమ ఏర్పాటు చేసి.. అందులో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి.. ఈ భూములు విక్రయించేలా నాటి పెద్దలు నమ్మబలికారన్నారు. ఇష్టం లేకున్నా.. ఈ భూములు అమ్మాల్సిన పరిస్థితి తీసుకు వచ్చారని వివరించారు. అందుకోసం ప్రజలు, రైతులపై తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చారన్నారు. క్రమంలో పెట్రోల్ బాంబులు వేసి వారిని భయపెట్టారని గుర్తు చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావును వేధించి వేధించి చంపేశారన్నారు. ఫర్నిచర్‌పై కోడెలను వేధించిన వ్యక్తి.. ప్లాంట్ పేరుతో భూములు లాక్కున్నారంటూ వైఎస్ జగన్‌పై పవన్ కల్యాణ్ మండిపడ్డారు. ఎస్సీ కుటుంబాలకు చెందిన 24 ఎకరాల భూమిని భయపెట్టి మరీ తీసుకున్నారని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. లాక్కున్న భూముల్లో 20 ఎకరాలు వేమవరంలోనే ఉన్నాయని చెప్పారు. అయితే ఎవరైనా ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మాత్రం ఊరుకునేది హెచ్చరించారు. అలాగే 24.78 ఎకరాల కుంటలు, చెరువులు స్వాధీనం చేసుకున్నారని వివరించారు. అలా భూములు లాక్కొని సొంత ఆస్తి మాదిరిగా కుటుంబంలో కొట్టుకుంటున్నారని డిప్యూటీ సీఎం వ్యంగ్యంగా పేర్కొన్నారు. సహజ వనరులు ఒకరి సొత్తు కాదు.. ఒకరి సొంతం కాదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఇక పోలీస్ ఉన్నతాధికారులు సైతం మెత్తబడిపోయారన్నారు. లేకుంటే వారు సైతం భయపడుతున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. స్థానిక యువతను గత ప్రభుత్వంలోని వారు భయపెడితే ఊరుకుంటారా? పెట్రోల్ బాంబులు, నాటు బాంబులు వేసి బెదిరిస్తుంటే ఏం చేస్తున్నారంటూ ఈ సందర్భంగా పోలీస్ ఉన్నతాధికారులను డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. ప్రజలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులది కాదా? రౌడీయిజాన్ని అరికట్టాల్సిన బాధ్యత పోలీసులదని పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. వైసీపీ నాయకులు ఇంకా తమ ప్రభుత్వమే అధికారంలో ఉన్నదన్నట్లుగా ప్రవర్తిస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. శాంతి భద్రతలు అంటే ఎంత బలంగా ఉంటాయో వాళ్లకు చూపించాలని పోలీస్ అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సూచించారు.

# రాహుల్ మాట ప్రకారం కులగణన

**మొదటిపేజీ తరువాయి..** రాహుల్ గాంధీ ఇక్కడకు వచ్చారని, మాటలు కాదు చేతలతో చూపాలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అని ఆయన వ్యాఖ్యానించారు. విద్య, వైద్యం, ఉద్యోగం, సామాజిక న్యాయం ప్రజలకు అందించాలని రాహుల్ గాంధీ అడుగు ముందుకు వేశారని, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నెరవేర్చడమే మన కర్తవ్యమన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1 పరీక్షలో 31,383 మంది మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఇందులో ఓసీలు-3076 (9.8శాతం), ఈడబ్ల్యూఎస్- 2774 (8.8శాతం), ఓబీసీలు-17,921(57.11శాతం), ఎస్సీలు-4828 (15.3శాతం), ఎస్టీలు-2783 (8.8శాతం) అని ఆయన తెలిపారు. ఇది మా చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన తెలిపారు. మనది రైజింగ్ తెలంగాణ అని ఆయన వ్యాఖ్యానించారు.

దేశానికి రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను అమలు చేయడం మన కర్తవ్యమన్నారు. కులగణన పూర్తి చేసి బీసీలకు న్యాయంగా అందాల్సిన రిజర్వేషన్లు అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు. కులగణనను 2025 జనగణనలో పరిగణనలోకి తీసుకోవాలని ఈ వేదికపై తీర్మానం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌కు రాగా ఆయనకు సిఎం రేవంత్ తదితరులు ఘనంగా స్వాగతంపలికారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 నుంచి తెలంగాణలో ప్రారంభించనున్న కుల గణనపై ప్రజలు, మేధావులు, వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు ఆయన ఇక్కడకు వచ్చారు. బోయిన్ పల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్ లో ఈ సదస్సు జరిగింది.

## కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి

- **తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి**




రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 05/ అక్షరం న్యూస్ : మున్సిపల్లో అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మండల కార్యదర్శి టి ఆనంద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమావేశం దుర్గా కన్వెన్షన్ వద్ద నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్, ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పారని గుర్తు చేశారు. కానీ రాష్ట్రాలలో ఎక్కడ కూడా అమలు చేయడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. కార్మికులందరినీ పర్మినెంట్ చేసేంత వరకు కనీస వేతనం రూ.26 వేల రూపాయలు అమలు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు సైతం పెంచాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు క్యాజువల్ లీవ్ లు అమలు చేయాలన్నారు. అదేవిధంగా జాతీయ పండుగ సెలవులు ఇవ్వాలన్నారు. పారిశుధ్యం పనులు చేస్తున్న కార్మికులను చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన చెందారు. రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు, అధికారులు వస్తున్నారంటే ముందుగా మున్సిపల్ కార్మికుల చేత అని పనులు చేయిస్తారన్నారు. అలాంటి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం బాధకరమని వ్యాఖ్యానించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ మున్సిపల్ సంఘం కమిటీని జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి 21 మందితో కమిటీని ప్రతిపాదించారు. కార్మికులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు వై.సాయిలు, ఉపాధ్యక్షులు శేఖర్, పెంటయ్య, సంతోష్, చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి ఏ రాజు, సహాయ కార్యదర్శులు రంజిత్, ఉషారాణి, మహేష్, కౌన్సిల్ సభ్యులు శ్యామలమ్మ, రాజు, శంకరమ్మ, మోహన్, ఐలేష్, యాదమ్మ, దేవేందర్, రాములమ్మ, నరేందర్, స్వరూప, రమేష్, కే లక్ష్మి తదితరులను ఎన్నుకున్నారు.

## సిసిఐ పత్తి కొనుగోలు వేగవంతం చేయాలి ..

- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కలెక్టర్ కి వినతి..**
- **తేమ శాతం నిబంధనలు సిసిఐ సడలించి పత్తి కొనుగోలు చేయాలి ..**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



ఖమ్మం/ వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ద్వారా పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ బృందం మంగళవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ దృష్టి కి పత్తి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సమస్యలు వివరించారు. ఖమ్మం జిల్లాలో ప్రధానమైన వాణిజ్య పంట పత్తి ఈ వ్యవసాయ సీజన్లో అధిక వర్షాలు, తెగుళ్లమూలంగా పత్తి దిగుబడి సగానికంటే తగ్గిపోయింది అని అరకొరగా పండిన పత్తి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కొనుగోలు జరగటం లేదు సిసిఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన ఇప్పటివరకు కొనుగోలు నామా మాత్రం గా జరుగుతున్న పరిస్థితి ఉందని వివరించారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ పత్తి కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు .జిల్లా అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ జరపాలని కోరారు , సిసిఐ తేమ శాతం నిబంధనలు సడలించి రైతులు దగ్గర పత్తి సంపూర్ణంగా కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.ఖమ్మం జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ఏర్పాటు చేసిన 9 కొనుగోలు కేంద్రాలు స్వయంగా పరిశీలించి పత్తి కొనుగోలు వేగవంతం చేయుటకు ఈ రోజు నుండి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్ సహాయ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొర్రా ఉమాదేవి



ఖమ్మం/వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డుకు చెందిన దుగ్గిరాల బాలస్వామి కుమార్తె మంకెన రాణి క్యాన్సర్ తో బాధపడుతుంది నిరుపేద కుటుంబం కావడం వలన వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి వైద్యం ఖర్చుల నిమిత్తం మాజీ జెడ్పిటిసి సభ్యురాలు బొర్రా ఉమాదేవి 20,000 మరియు ఇటీవల ప్రమాదంలో గాయపడ్డబత్తుల నరసింహారావు కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న రాజశేఖర్ , కుతాటి వాసు, దుగ్గిరాల ఎలీషా, దుగ్గిరాల సామేలు, దుగ్గిరాల జాకోబు, దుగ్గిరాల బాబు, వసంత సుధాకర్, దుగ్గిరాల లాజర్, భూనాద్రి నవీన్, దుగ్గిరాల మహేష్, కుతాటి భూషణం,మంకెన శరన్ తదితరులు పాల్గొన్నారు .

# రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు..





- **ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్**
- **2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 323 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు...**
- **దొడ్డు, సన్న రకం ధాన్యం గుర్తింపుపై అధికారులకు శిక్షణ..**
- **సన్న రకం ధాన్యం బోనస్ తెలంగాణ రైతులకు మాత్రమే దక్కేలా చూడాలి...**
- **ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి..**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్)

జిల్లాలోని కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని రాష్ట్ర గనుల శాఖ కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్ అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు.ఖమ్మం జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కు ధాన్యం కొనుగోలు ప్రక్రియ కోసం చేపట్టిన చర్యల వివరాలను కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కె. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, సన్న రకం ధాన్యం క్రింద ఏ ధాన్యాన్ని పరిగణిస్తున్నామనే అంశం రైతులకు స్పష్టంగా తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దొడ్డు వడ్లు, సన్న వడ్లకు తేడాను స్పష్టంగా తెలియజేసేలా కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు క్షేత్రస్థాయి సిబ్బంది శిక్షణ అందించాలని అన్నారు. జిల్లాలో ఉన్న మిల్లుల నుంచి బ్యాంకు గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ అఫిడవిట్ తీసుకొని ధాన్యం అలాట్మెంట్ చేయాలని తెలిపారు. రైస్ మిల్లుల వద్ద ఎక్కడ తాలు పేరుతో కోతలు పెట్టవద్దని అన్నారు.

సన్న రకం దాన్యంపై ప్రభుత్వం ప్రకటించిన 500 రూపాయల బోనస్ తెలంగాణ రైతులకు మాత్రమే అందాలని అన్నారు. ఖమ్మం జిల్లా సరిహద్దు ప్రాంతం ఆంధ్రప్రదేశ్ నుంచి ఎటువంటి ధాన్యం మన జిల్లాకు రాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.

ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వం పట్ల సానుకూలత వచ్చే విధంగా అధికారులు పని చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం, రైతులకు సకాలంలో చెల్లింపులు, సన్న రకం ధాన్యానికి బోనస్ వెంట వెంటనే అందేలా చూడాలన్నారు.ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల పరిధిలో వీలైనంతవరకు రైతుకు అనుకూలంగా ఉంటూ కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, రైతుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించాలని, రైతుల కోసమే మనం ఉన్నామనే విషయాన్ని మర్చిపోవద్దని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో రెండు లక్షల మెట్రిక్ టన్నుల (1.3 లక్షల సన్న రకం, 70 వేల దొడ్డు రకం) ధాన్యం కొనుగోలు అంచనాతో ఏర్పాట్లు చేస్తున్నామని, గతంలో ఖమ్మం జిల్లాలో 236 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉంటే ప్రస్తుతం 323 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందులో డీసీఎంఎస్ ద్వారా 27, డిఆర్డీఏ ద్వారా 138, పిఏసీఎస్ ద్వారా 158 కేంద్రాల ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అవసరమైన వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు మొదలగు మౌళిక వసతులు కల్పించామని అన్నారు.

మన జిల్లా సరిహద్దు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నందున 14 చెక్ పోస్ట్ లను అప్రమత్తం చేశామని, వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులు 24 గంటలపాటు షిఫ్టులలో చెక్ పోస్ట్ వద్ద ఉండేలా చర్యలుతీసుకున్నామని అన్నారు. అవసరమైన పక్షంలో మరిన్ని చెక్ పోస్ట్ లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యత, లోకల్ రైతు, ధాన్యం దిగుబడి వివరాలను సర్టిపై చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు.

ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు అందుబాటులో పెట్టామని అన్నారు. కొనుగోలు చేసిన వెంటనే ధాన్యం తరలించేలా అవసరమైన వాహనాలు సన్నద్ధం చేశామని అన్నారు. 1077 టోల్ ఫ్రీ నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కొనుగోలు కేంద్రాలలో ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. జిల్లాలో ప్రైవేటు గోదాములలో అందుబాటులో ఉన్న స్థలం గుర్తించామని అన్నారు. మిల్లర్లతో సమావేశం నిర్వహించి బియ్యం అప్పగించిన వెంటనే బ్యాంకు గ్యారంటీలు విడుదల చేస్తామని సమాచారం అందించామని, బ్యాంకు గ్యారంటీ ఇచ్చేందుకు జిల్లాలో మిల్లర్లు అంగీకరించారని తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు ఇతర పనులకు వినియోగించకుండా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ మృణాళ్ శ్రేష్ఠ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి జి. గంగాధర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పకడ్బందీగా చేపట్టాలి...





- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
- **రైతులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి.. జిల్లా కలెక్టర్**
- **రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టాలి.. జిల్లా కలెక్టర్**
- **ధాన్య కొనుగోళ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం /తల్లాడ నవంబర్ 4 (అక్షరంన్యూస్)

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని, ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో ధాన్య కొనుగోలుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ధాన్య కేంద్రాలకు ధాన్యం రావడం మొదలైందని, అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎక్కడా లేని విధంగా సన్న రకాల ప్రోత్సాహానికి రూ. 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో 14 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు, ప్రక్క రాష్ట్రాల నుండి ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా నిఘా పెట్టాలన్నారు. అధికారులు కేంద్రాల తనిఖీలు చేస్తూ ఉండాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారి రిజిష్టర్ తనిఖీలు చేయాలని, రైతు స్థానికులా అన్నది చూడాలని ఆయన అన్నారు. టార్పాలిన్లు వచ్చాయా, సరిపోను ఉన్నాయా అన్నది చూడాలన్నారు. ఎంతమంది రైతులు ఆ కేంద్రానికి ట్యాగ్ చేసింది చూసి, ఆ సంఖ్యకు 10 శాతం టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు.

ప్రతి కొనుగోలు కేంద్రంలో 1077 టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలని, కొనుగోలు సమస్యలు, ఫిర్యాదులకు ఈ నెంబర్ కి కాల్ చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని, ఈ దిశగా విస్తృత ప్రచారం చేయాలని కలెక్టర్ అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం 24 గంటల్లోగా రవాణా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఎక్కడ రవాణా లో ఇబ్బంది ఎదురైనా వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని, రవాణా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వం ధాన్య సేకరణ ను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అధికారులు ఏ దశలోనూ అలక్ష్యం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సేకరణ సవ్యంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో రాజేశ్వరి, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తాడి పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలి - బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 05/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక చొరవతో పని చేయడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. మంగళవారం కార్పోరేషన్ పరిధిలోని 17 వ డివిజన్ ప్రశాంత్‌నగర్ కాలనీ, 18 వ డివిజన్‌లోని మాంచన్ పల్లి, 19 వ డివిజన్ అభ్యుదయనగర్ లో తడి పొడి చెత్త సేకరణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ లో వంద శాతం చెత్త సేకరణ చేపడుతున్నట్లు వివరించారు. ఈ మేరకు ప్రతి రోజు ఒక్కో డివిజన్‌కు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. మున్సిపల్ సిబ్బందికి





సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు యాదగిరి, శ్రీధర్, సురేష్, రాము పాల్గొన్నారు.

## బీజేఎంసీలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వే

**- కమిషనర్ శరత్ చంద్ర**



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 05/ అక్షరం న్యూస్ : సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపడుతామని కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర వెల్లడించారు. అందులో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని 22 డివిజన్లలో అంచనా హౌస్ హోల్డ్ సంఖ్య 42,107 వేశామని వివరించారు. మొత్తం ఎన్యుమరేషన్ బ్లాక్ ల సంఖ్య 293, మొత్తం ఎన్యుమరేటర్ల సంఖ్య 293, సూపర్ వైజర్ ల సంఖ్య 29, 10 శాతం రిజర్వుడ్ ఎన్యుమరేటర్లు 29 గాను, 30 మందిని నియమించారు. మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని గత నెల 30 వ తేదీన, రెండవ విడత శిక్షణ నవంబర్ 4 వ తేదీన, నవంబర్ 6 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు ఎన్యుమరేషన్ బ్లాక్ లో ఇండ్లను గుర్తించి డోర్ స్టిక్కరింగ్ చేస్తామన్నారు. ఈ నెల 9 వ తేదీ నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడం, డేటా ఎంట్రీ చేస్తామన్నారు. ఈ మేరకు ప్రజలు సహకరించాలని కమిషనర్ కోరారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఎన్యుమరేషన్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## రెండవ ఏఎన్ఎంల మహాసభలను జయప్రదం చేయండి..

- **సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తోట రామాంజనేయులు పిలుపు..**




ఖమ్మం/వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్)

ఈనెల 17వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ఎలైట్ హొటల్ నందు జరిగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం ల ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల సంగం ( ఏఐటీయూసీ) రాష్ట్ర గౌరవాధ్యక్షులు తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. వైరాలో రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడ పత్రికలను ఏఎన్ఎంలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్ నందు గత 17 సంవత్సరాలుగా రెండో ఏఎన్ఎం గా పనిచేస్తున్న వారందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. త 17 సంవత్సరాల నుండి కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ ప్రభుత్వము తమను కనికరించలేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికిని తమ జీవితాల్లో మాత్రం ఎటువంటి మార్పు రాలేదన్నారు. 33 రికార్డులతో పాటు అన్ని ఆన్లైన్ పనులు చేయాల్సి వస్తుందని చాలామంది రిటైర్మెంట్ అయ్యారని మరి కొంతమంది డిటైర్మెంట్ కి దగ్గరలో ఉన్నారన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో వచ్చినవారు చివరికి ఆ కాంట్రాక్ట్ ఉద్యోగి గానే పదవి విమరణనో లేక మరణం తోనే జీవితం ముగుస్తుందనీ వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం గురించి పని చేసే వారికి ఎటువంటి హెల్త్ కార్డు లేదన్నారు. వాస్తవానికి రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినప్పుడు రెగ్యులర్ ఉద్యోగులతో పోల్చినప్పుడు వీరి జీతం చాలా తక్కువగా ఉంటుందని కాంట్రాక్టు పద్ధతిలో నెలకు 52000 రావాల్సిన వారికీ 27,000 వస్తుందన్నారు. ఆ వచ్చే 27000 లలో రికార్డులకు , ఉద్యోగంలోని ఇతర ఖర్చులకు 10వేలకు పైగా హెచ్చించాల్సి వస్తుందన్నారు. వీరి జీతాన్ని చూపించి వీరిలో కొంతమందికి రేషన్ కార్డు తొలగించారని తద్వారా ఆరోగ్యశ్రీ సేవలు కూడా మాకు ఉపయోగపడటం లేదన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్లో పనిచేసే వీళ్లకు ఏ ప్రభుత్వం కూడా కనీసం హెల్త్ కార్డు కూడా ఇవ్వలేని దారుణమైన స్థితిలో వారున్నారన్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో గత సంవత్సరంలో నిరవధికా సమ్మె నిర్వహించినప్పుడు సమస్యల పరిష్కరిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందనీ ఆ హామీలను వరకు నెరవేర్చ లేదన్నారు. ఈనెల 17వ తేదీన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎలైట్ హొటల్ నందు జరిగే రాష్ట్ర ప్రథమ మహాసభలో భవిష్యత్తు పోరాటాల గురించి చర్చించి కార్యక్రమాల రూపకల్పన చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ , ఉపాధ్యక్షులు గారపాటి అశోక్, సిపిఐ వైరా మండల కార్యదర్శి యామాల గోపాలరావు, మండల నాయకులు కొండా రామకృష్ణ తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎం లో సంఘం (ఏఐటీయూసీ ) పిఏస్సీ నాయకులు సత్యవతి, కవిత, జ్యోతి, బేబీ రాణి, శ్రీలత, కృపవరం , విజయనిర్మల ,వసంతలి తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్ డీ సాధించిన ఉపాధ్యాయురాలు రూపాదేవిని సన్మానించిన శివరాంపల్లి ఉపాధ్యాయులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 05/ అక్షరం న్యూస్ : శివరాంపల్లి ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు రూపాదేవి పీహెచ్డీ విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ సాధించినందుకు గానూ శివరాంపల్లి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఉపాధ్యాయులు రూపాదేవికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ మాట్లాడుతూ.. ఉన్నత చదువుతో పాటు సకల కళలు కలిగి శ్రమించి పని చేసేతత్వం కలిగిన రూపాదేవి పాఠశాలకు రావడం మా విద్యార్థుల అదృష్టమని తెలియజేశారు. అనంతరం పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పడమటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల నలభై ఏళ్ల చరిత్రలో డాక్టరేట్ సంపాదించిన టీచర్లు రాలేదని, రూప నుంచీ విద్యార్థులకు స్ఫూర్తి పొంది విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలనీ విద్యార్థులను కోరారు. సన్మాన గ్రహీత రూపాదేవి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి ఓపికను, కష్టపడే నైజం అలవర్చుకోవాలని, తెలివిని చెడు విషయాల కోసం ఉపయోగిస్తే స్వంత నాశనంతో పాటు సమాజ నాశనానికి కారకులం అవుతామని అన్నారు. మంచి మార్గం కోసం ఉపయోగించి విజయబాటలో నడవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుప్పాలగూడలో సమస్యలను పరిష్కరించాలి





### మణికొండ మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన సీతారాం ధూళిపాళ

రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 05/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ మున్సిపల్ కమిషనర్ ను కోరారు. మంగళవారం భారత రాష్ట్ర సమితి మణికొండ సీనియర్ నాయకులు గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్, మల్లేశ్, ప్రకాశ్ ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ.. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడలో అనేక సమస్యలు ఉన్నాయని వివరించారు. రోడ్లు గుంతలమయంగా మారాయన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. మంచినీటి సరఫరా సరిగా లేదని, మురుగు నీటి డ్రైనేజీ పారుదల సమస్యలతో ప్రజలు నిత్యం అనేక ఇబ్బందులను చవి చూస్తున్నారని తెలిపారు. దీంతో పాటు గత 2019 లో రూ.45 లక్షల బడ్జెట్ తో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పేరుపై పుప్పాలగూడ వార్డు కార్యాలయం స్థలంలో భవనం కట్టడానికి శిలాఫలకం వేసినప్పటికీ ఇప్పటికీ పనులు కాలేదన్నారు. కానీ ఆ బడ్జెట్ దారి మళ్లిందని వివరించారు. పుప్పాలగూడలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానా అసలు పని చేయడం లేదని, ఎప్పుడు చూసినా మూసీ ఉంచుతున్నారని, వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులను వెళ్తున్నామన్నారు. పుప్పాలగూడలోని స్మశాన వాటికకు నరసింహ స్వామి దేవాలయంను ఆనుకొని బండ్ల దారి ద్వారా వెళ్ళే వారని, మున్సిపాలిటీ ఏర్పడ్డ తర్వాత ఆ రహదారిని మూసివేసి ఆ ప్రక్కన వున్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని పక్కా ఇండ్ల కట్టడాలను నిర్మిస్తున్నారన్నారు. దీంతో స్మశానవాటికకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భవనాన్ని వెంటనే నిర్మించాలని, ప్రజాభిప్రాయాన్ని గౌరవించి స్మశాన వాటికకు వెళ్లడానికి రహదారిని వేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరామని వివరించారు. లేని పక్షంలో ప్రజల సహకారంతో బీఆర్ ఎస్ పార్టీ తరపున ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కె. ధనరాజ్, కౌన్సిలర్ ఆలస్యం నవీన్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, బొమ్మా ఉపేందర్నాథ్ రెడ్డి, శ్రీబాబు, సంతోష్, రమేష్, అశోక్, సుమన్, మహేందర్, యాలాల కిరణ్, రాజేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, దిలీప్, షేక్ ఆరిఫ్, భాను చందర్, సయ్యద్ రఫిక్, కె.ప్రవీణ్, ఎల్లస్వామి, స్థానికులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో సమగ్ర సర్వే చేస్తున్న సెక్రెటరీ వెంకటేశ్వర్లు..



ఖమ్మం/తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని మంగళవారం గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సర్వేకు సంబంధించిన పోస్టర్లను అంటిస్తున్నారు. ఈనెల ఆరవ తేదీ నుండి సర్వే ప్రారంభం కానుండటంతో

ముందస్తుగా పోస్టర్లను అంటిస్తున్నాయి..పలు ఇంటి వద్ద స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలతో మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను

**ఉపాధ్యాయులకు పిల్లలకు మంచి విద్య అందించాలి..పరికపల్లి శ్రీను**



ఖమ్మం/ వైరా నవంబర్ 5 ( అక్షరంన్యూస్)

పెద్ద మునగాల ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీను విద్యా బోధన ఎలా ఉందని మధ్యన భోజనం పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో పాటు మధ్యాహ్న భోజనం చేశారు. ఉపాధ్యాయులకు పిల్లలకు మంచి విద్య అందించాలని టెన్త్ క్లాస్ లో మండలం లో మన స్కూల్ ఫస్ట్ రావాలని పిల్లలకు శుభాశీస్సులు తెలిపారు అనంతరం పాటశాల వసతులు గురించి ప్రదానోపాధ్యాయులతో చర్చించారు. మా మాతృమూర్తి పరికపల్లి వెంకట లక్ష్మీ జ్ఞాపకార్థం స్కూల్ ఆర్చిని నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమ్మా పాఠశాల కమిటీ అధ్యక్షురాలు తలారి జన్ని మాజీ హీడ్ మాస్టర్ కృష్ణయ్య కోప్షన్ సభ్యులు తెళ్లురి వెంకటేశ్వర్లు అంజయ్య కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## వ్యక్తి మృతికి కారకుడైన యువకుడికి జైలు శిక్ష


జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్05: మండలంలోని రామరాయినిబంగ్లా గ్రామానికిచెందిన గుళ్ల కనుకయ్య (48)కు మద్దెల ప్రజ్వల కు 2021 సంవత్సరంలో గొడువ జరగగా కనుకయ్య తన కంటే వయస్సులో చిన్నవాడు తనను కొట్టాడని మనస్థాపం చెంది పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. దీంతో మృతికి భార్య బాలమణి పోలీసుస్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు విచారించిన జనగామ ఆసిస్టెంట్ సెషన్స్ జడ్జీ సుచరిత కనుకయ్య మృతికి కారకుడైన ప్రజ్వల్ కు మంగళవారం రెండు నెలల జైలు శిక్షతో పాటు రూ.2 వెయ్యిలు జరిమాన విధిస్తు తీర్పు ఇచ్చినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ మద్దెల తెలిపారు.

## రాష్ట్ర స్థాయి లాన్ టెన్నిస్ కు కనగర్తి విద్యార్థి ఎంపిక



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 05(అక్షరం న్యూస్) ఓదెల మండలంలోని కనగర్తిదాసరి పద్మ హన్మయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన తాళ్లపెల్లి రాజ్ కుమార్ ఆండర్ 14 విభాగం లో రాష్ట్ర స్థాయి కి ఎంపిక ఐనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థి రాజ్ కుమార్ కు,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ విష్ణు కు శుభాకాంక్షలు తెలిపారు

## నేటి నుంచి సమగ్ర కుటుంబ సర్వే !!



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 05(అక్షరం న్యూస్)

ఓదెల మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో నేటి నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే. కుల గణన చేపట్టనుంది ప్రతి ఇంటికి వెళ్లి దాదాపు 75 ప్రశ్నలు కుటుంబ యజమాని సభ్యుల వివరాలు ఫోన్ నెంబర్లు కుటుంబ సభ్యులు చేసే పని తీసుకున్న రుణాలు ఆస్తులు వంటి వివరాలను ప్రభుత్వ సిబ్బంది సర్వే చేస్తారని ప్రజలంతా వచ్చిన అధికారులకు సహకరించి తమ వివరాలను పూర్తిగా అధికారులకు తెలియపరచాలని అదేవిధంగా సర్వే పూర్తి చేయాలని సర్కార్ భావిస్తుందని సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్ ఈ చలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఖమ్మం జిల్లా ప్రత్తి రైతుల సమస్యలపై

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఆందోళన నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా శ్రేణులు..





**ఖమ్మం/తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా ప్రత్తి రైతుల సమస్యలపై ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ఆందోళన నిర్వహించిన బిఆర్ఎస్ జిల్లా శ్రేణులు....అనంతరం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ తో సమావేశమై రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణం చర్యలు చేపట్టవలసిందిగా డిమాండ్ చేసిన ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,
ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్.జె.సి కృష్ణ మరియు ఇతర నాయకులుఅనంతరం బిఆర్ఎస్ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ కు ఈ క్రింది అరాలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో ప్రస్తుతం సీజన్ లో పత్తి రైతుల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. పత్తి రైతులు తమ పంటను సరైన ధరకు అమ్ముకోలేకపోతున్నారు. %జజ×% (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అధికారులు మార్కెట్లో అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు కనీస మద్దతు ధర పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో పత్తి రైతుల సంక్షేమం దృష్ట్యా





ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నందు కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి.అకాల వర్షాలు, తుఫాన్లు మరియు ఇతర వైపరీత్యాలవల్ల రాష్ట్ర వ్యాప్తంగా నష్టపోయిన పత్తి రైతులను వెంటనే ఆదుకోవాలి. నష్టపోయిన ప్రత్తి రైతులకు కేంద్ర ప్రభుత్వ మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు 1000 రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి.
జాతీయ వ్యవసాయ విధానం ) ను అన్ని వ్యవసాయ మార్కెట్లలో తక్షణం అమలు చెయ్యాలి.రైతుల సౌకర్యార్థం గతంలో మాదిరిగా సబ్సిడీ క్యాంటీన్ ఖమ్మం వ్యవసాయ మార్కెట్ నందు పునరుద్ధరించాలి.సీసీఐ కేంద్రం నిర్వహిస్తున్న జన్నింగ్ మిల్స్ పై విచారణ చేపట్టాలి.సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు చేపడతానని బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధుల బృందానికి హామీ ఇచ్చారు.ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు %ఏ% ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్.జె.సి కృష్ణ , ముదిగొండ మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వీరు నాయక్, బాషబోయిన వీరన్న, స్థానిక కార్పొరేటర్లు తోట వీరభద్రం, మాటేటి నాగేశ్వరరావు, పసుమర్తి రామ్మోహన్, నాయకులు డెరంగుల బ్రహ్మం, యర్రా అప్పారావు, ముత్యాల అప్పారావు, బంక మల్లయ్య, మాటేటీ కిరణ్, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రెండు ఆర్టీసీ బస్సుల డి...తప్పిన ప్రమాదం...

### ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు...







**ఖమ్మం /వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్)**

కొనిజర్ల మండల ఎన్ఎస్పి కెనాల్ సమీపంలో రెండు ఆర్టీసీ బస్సులు డి కొన్నాయి. మణుగూరు డిపోకు చెందిన బస్సు ఖమ్మం నుంచి వస్తుంది అలాగే ఖమ్మం డిపోకు చెందిన బస్సు భద్రాచలం నుంచి ఖమ్మం వస్తుండగా కొణిజర్ల సమీపంలో మణుగూరు డిపో బస్సు ముందు ఉన్న వాహనం సడన్ బ్రేక్ వేయటంతో మణుగూరు బస్సు డ్రైవరు కూడా సడన్ బ్రేక్ వేయడంతో ఖమ్మం డిపో బస్సు వెనుకభాగంలో ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు

## విశ్రాంత పోలీసు అధికారులకు

## శ్రీరామ్ కిడ్నీ సెంటర్లో ఉచిత వైద్య శిబిరం.......



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్)**

ఖమ్మంలోని శ్రీరామ్ కిడ్నీ సెంటర్లో మంగళవారం విశ్రాంత పోలీసు అధికారుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో విశ్రాంత పోలీసు అధికారులకు మూత్ర అవయవ శస్త్ర చికిత్సా నిపుణులు డాక్టర్ కే. గురునాధరావు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన పురుషులు తప్పక మూత్రపిండాల సంబంధిత పరీక్షలు చేపించుకొని చికిత్స తీసుకోవాలని, అశ్రద్ధ చేస్తే కిడ్నీలు ప్రమాదంలో పడతాయని అన్నారు. విశ్రాంత పోలీసు అధికారులు ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని సర్వీస్ లో ఉండగా విధి నిర్వహణలో భాగంగా ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా రేయింబవళ్లు ఒత్తిడికి గురవుతూ ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని ఇకనైనా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, లేనియెడల అనారోగ్య సమస్యలు వేధిస్తాయని సూచించారు. ఉచిత కన్సల్టేషన్,రక్త మరియు స్కానింగ్ పరీక్షలు నిర్వహించినందుకు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్. రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణ డాక్టర్ కె. గురునాథరావును శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వృద్ధాశ్రమంలో లయన్స్ సేవలు వృద్ధాశ్రమాలలో అన్నదాన ..

**ఖమ్మం/ వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్)**



వృద్ధాశ్రమంలో లయన్స్ సేవలు వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించటం అభినందనీయమని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. గొల్లపూడి వృద్ధాశ్రమం నందు చింతలపూడి వెంకటేశ్వర రావు అధ్యక్షతన కీర్తిశేషులు సుధారాణి రెండవ వర్ధంతిని పురస్కరించుకొని భర్త పోలు వెంకటేశ్వరరావు సహకారంతో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేంద్రరావు, మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు, జడ్పిటిసి మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్, పోలు వెంకటేశ్వరరావు, కోన నరసింహారావు ఆశ్రమ నిర్వాహకులు విజయ, వృద్ధులు తదితరులు పాల్గొని సుధా రాణి కి నివాళులు అర్పించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు...




**ఖమ్మం/ వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్)**

వైరా మండల కేంద్రంలో పూర్వ శివాలయంలో శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలో శ్రీ సాయి మందిరంలో నాగుల చవితి వేడుకను మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు ఘనంగా పూజలు నిర్వహించారు కార్తీక మాసంలో దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక్ శుద్ధ చతుర్థిని నాగుల చవితి పండుగ అంటారు కొందరు శ్రావణ శుద్ధ చతుర్థి నాడు జరుపుకుంటారు నాగుల చవితి నాడు నాగేంద్రుని శివ భావంతో అర్పిస్తే సర్వ రోగాలు పోయి సౌభాగ్యవంతులవుతారని నమ్మకం నాగుల చవితి నాడు భక్తులు పొద్దున్నే స్నానమాచరించి శుభ్రమైన దుస్తులు ధరించి గుడికి వెళ్లి పుట్టలో ఆవు పాలు పోసి నాగ పూజను చేసి చలిమిడి చిమ్మిరి నువ్వులతో నివేదన చేశారు కోరిన కోరిక నెరవేరాలని పూజించారు ఉదయం నుండి సాయంత్రం వరకు వివాహిత స్త్రీలు ఉపవాసం ఉన్నారు సర్వదేవతలును ఆరాధిస్తూ పసుపు కుంకుమ పూలు పండ్లు నైవేద్యం వంటివి నాగదేవతకు సమర్పించారు నాగదేవతను దర్శించుకుని పుట్టలో పాలు పోశారు సర్వదేవతలకు పండ్లు పూలు కుంకుమ సమర్పించి ధూపదీప నైవేద్యలు నిర్వహించారు అనంతరం పిల్లలకు చెవి పోగులు కుట్టించారు మహిళలు తమ కుటుంబ సభ్యులు క్షేమంగా ఉండాలని కోరుకుంటూ పుట్ట చుట్టూ రక్షా సూత్రం కట్టారు అనంతరం మహిళలు శివాలయంలో శివుని దర్శించుకుని అభిషేకంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించి స్వామివారికి పాత్రులయ్యారు.

## పోచమ్మ తల్లి విగ్రహం ధ్వంసం







**ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 05(అక్షరం న్యూస్)**

హిందూ దేవుళ్ళ పై తరచుగా దాడులు నిర్వహిస్తూ విగ్రహాలను ధ్వంసం చేస్తున్న నేపథ్యంలో అదే తరుణంలో ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామాన్ని కాపాడే రామదేవత అయిన గ్రామంలో ఊర చెరువు కట్ట కింద ఉన్న పోచమ్మ తల్లి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు రాయితో పోచమ్మ తల్లి విగ్రహం ముఖంపై అదే విధంగా చేతిని ఓ రాయి తోటి కొట్టి విధ్వంసం చేశారు అదే రాయని పక్కనే ఉన్న చెట్టు దగ్గర పడేసి పోవడం చూసి పలువురు ఆవేదనకు గురయ్యారు వెంటనే విషయంపై పోలీసులకు సమాచారం అందించడంతో స్థానిక ఎస్సై జి అశోక్ రెడ్డి హుటాహుటిగా చేరుకొని పరిసరాలను పరిశీలించారు రాత్రి గుర్తు తెలియని దుండగులు పోచమ్మ తల్లి విగ్రహాన్ని ధ్వంసం చేశారని దానిపై విచారణ చేపట్టి దుండగులను పట్టుకుంటామని అన్నారు అదేవిధంగా పోచమ్మ తల్లి విగ్రహం ధ్వంసం అయినా విషయం తెలవగానే భక్తులు గ్రామ ప్రజలు హుటాహుటిన పోచమ్మ తల్లి గుడి దగ్గరికి చేరుకొని దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి డిమాండ్ చేశారు

## అడ్డగుంటపల్లిలో సిరి ఫంక్షన్ హాల్ కూల్చివేత

**జ్యోతి నగర్ నవంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పురపాలక సంఘ పరిధిలో కూల్చివేతలు ముమ్మరం అయ్యాయి. అడ్డగుంటపల్లి చెరువులో నిర్మించిన సిరి ఫంక్షన్ హాల్ లో మంగళవారం మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఫంక్షనల్ నిర్వాహకులు పెంట రాజేష్ కుటుంబ సభ్యులు అడ్డుకున్నప్పటికీ కూల్చివేతలు ఆగలేదు. మాజీ ఎమ్మెల్యే కోరుకొండ చందర్ ని కూల్చివేతలను అడ్డుకొని తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. మున్సిపల్ అధికారులు తమకు అందిన ఆదేశాలకు మేరకు ఫంక్షన్ హాల్ గోడ తర్వాత రేకులను కూల్చివేశారు. టిఆర్ఎస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు అడ్డుకున్నప్పటికీ ఫలితం లేదు.

## సులభతర పద్ధతిలో విద్య బోధన చేయాలి

### జిల్లా విద్యాధికారి రాము



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 05:**

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సులభతర పద్దత్తిలో విద్య బోధన చేయాలని జిల్లా విద్యాధికారి రాము అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయుడు డాక్టర్ భారత రవీందర్ అధ్యక్షతన జరిగిన సోషల్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి డీఈఓ రాము ముఖ్య అతిధిగా హాజరైన ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. 10వ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడానికి 2025 కార్యక్రమంలో ప్రత్యేక తరగతులను నిర్వహించాలని అలాగే డిసెంబర్ మాసంలో జరిగే జాతీయ స్థాయిజాతీయ సాదన సర్వేలో విద్యార్థులను 3,8,9 తరగతుల విద్యార్థులను సంసిద్ధులు వేయాలని సూచించా రు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి రఘునందన్ రెడ్డి, జిల్లా ఆర్పీలు- కే యాదగిరి, పి ప్రవీణ్ కుమార్, సి.ఆర్.పి శ్రీనివాస్ రఘునాదపల్లి,నర్మెట, తరిగొప్పుల మండలాల ఉన్నత పాఠశాలల సోషల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి సాగుతో రైతులకు అధిక దిగుబడి




**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 05:**

అధిక సాంద్రత పత్తి సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా ఎదుకొచ్చని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త అనిల్ కుమార్ అన్నారు. మండంలోని కన్నాయ పల్లిలో మంగళవారం ప్రొఫెసర్ జయంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం. యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో కేంద్రీయ ప్రత్తి పరిశోధన సంస్థ ప్రాజెక్ట్ లో భాగంగా అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు చేస్తున్న శేరి సోమిరెడ్డి చేనులో క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.బి. అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ అధిక సాంద్రత ప్రత్తి సాగు విధానం ప్రాజెక్టు వివరాలను రైతులకు తెలిపారు. ఆధిక సాంద్రత పద్ధతిలో రెత్తులు ఎకరానికి 12 నుండి 14 క్వింటాళ్ల దిగుబడి పొందవచ్చని. ఈ పద్ధతిలో ఒకేసారి ప్రత్తి ఏరడం వల్ల గులాబి రంగు కాయ తొలిచే పురుగు వల్ల నష్టం ఉండదని సూచించారు. ఆధిక సాంద్రత ప్రత్తి పంట కోత తరువాత ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని తద్వారా పంట మార్పిడి చేయడమే కాకుండా, అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని వివరించారు. ఆనంతరం వ్యవసాయ అధికారి శ్రీనివాసరెడ్డి, రైతు సోమిరెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత, వేణు, కన్నాయపల్లి గ్రామ అభ్యుదయ రైతులు మంతపురి యాదగిరి, సోమిరెడ్డి, దీక్షపతి, గాల్ రెడ్డి, చాట్ల శ్రీ నివాస్, వెలిశాల అంజయ్య, బిక్షపతి,మదార్ గబ్బెట, బానా జీ పేట గ్రామ రైతులు పాల్గొన్నారు

## తొలగించిన ఆర్టీసీ సర్వీసు వెంటనే పునరుద్ధరించాలి..

### బిజెపి మండల ఉపాధ్యక్షుడు సంగీతం సాయిచంద్.



**ఖమ్మం/తల్లాడ నవంబర్ 5( అక్షరంన్యూస్)**

మధిర నుంచి ప్రారంభమై పెద్ద కోరుకోండి,కలకొడిమ, కుర్నవల్లి, తల్లాడ మీదుగా ఖమ్మం హైదరాబాద్ వెళ్లే బస్సు సర్వీసులను ఎప్పటిలాగే సర్వీసులను పున ప్రారంభించాలని తల్లాడ బిజెపి పార్టీ ఉపాధ్యక్షుడు సంగీతం సాయి డిమాండ్ చేశారు. ఇంతకుముందు ఖమ్మం హైదరాబాద్ పేరిట రెండు సర్వీసులను నడిపించేవారని ప్రస్తుతం ఖమ్మం సర్వీసులు తొలగించి ఒక్క హైదరాబాద్ సర్వీస్ ని నడిపిస్తుండటంతో ప్రయాణికులు కిక్కిరిసి అవస్థలు పడుతున్నారు. మహిళలు చిన్నపిల్లలు వృద్ధులు బస్సులో ఉన్న రద్దీతో నాన అవస్థలు పడుతున్నారు. ఈ విషయం గురించి పలుమార్లు ఆర్టీసీ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కారం మాత్రం శూన్యంగా కనిపిస్తోంది. ఆర్టీసీ అధికారులు వెంటనే ఈ సమస్యకు పరిష్కరించి సర్వీసును వెంటనే పునరుద్ధరించాలని నాయకులు ప్రయాణికులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## రాహుల్ గాంధీ సభలో పాల్గొన్న

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 5( అక్షరంన్యూస్)**

హైదరాబాద్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ సభలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఈనెల 6 నుండి 22 వరకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న సమగ్ర కుటుంబ సర్వే నేపథ్యంలో ఈ సభ జరిగింది. సమగ్ర కుటుంబ సర్వేను ప్రజలందరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునివ్వగా.. ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి.. పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు.

# కొలాబెరా కంపెనీకు 28 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక..

**ఖమ్మం /తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్)**





ఖమ్మం:స్థానిక యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ప్రముఖ బహుళజాతి కంపెనీ కొలాబెరా వారు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో అర్హులైన 120 మంది సి.యస్.సి., ఈ.సి.ఈ విద్యార్థులు పాల్గొన్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఎనలిస్ట్ ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థులకు 6 నెలల శిక్షణా కాలంలో 3 లక్షల రూపాయలు లభిస్తుందని, శిక్షణ అనంతరం హెచ్.సి.ఎల్.కు అర్హత సాధించిన వారికి 4 లక్షల రూపాయలు వార్షిక ఆధాయంగా అందుతుందని వారు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులకు విధ్యార్జన తో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ఎల్లప్పుడు అగ్రగామిగా ఉంటుందని ఆయన తెలిపారు. విద్యార్థులకు అకాడమిక్ తరగతులతో పాటు వారికి శిక్షణ కోసం వివిధ కంపెనీల ద్వారా క్లౌడ్ కంప్యూటింగ్, సిస్కో నెట్వర్కింగ్, పైథాన్ ట్రైనింగ్, ఎ.డబ్ల్యూ.యస్., సర్టిఫికేషన్ మొదలైన వాటిలో శిక్షణ ఇప్పించడం జరుగుతుంది అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారానే కళాశాల గత కొన్ని సంవత్సరాలుగా 275, 294 మరియు 400 పై చిలుకు నియామకాలతో జిల్లాలోనే అగ్రగామిగా కొనసాగుతుందని తెలిపారు.కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా'' జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులకు సరైన శిక్షణ అందించటానికి ఇన్ఫోసిస్, ఐసిటి అకాడమి, టాస్క్, కోడతంత్ర తదితర సంస్థల ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డా'' జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు 'లెర్నింగ్ బై డూయింగ్' అనే నినాదంతో విద్యతో పాటు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేటట్లుగా వారికి సరైన రీతిలో శిక్షణ అందించడానికి కళాశాల ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకొని ఉజ్వల భవిష్యత్తు ఏర్పరుచుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొలబెరా కంపెనీ ప్రతినిధి సోను త్యాగి, కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్, జి. ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా'' ఎ.వి.వి. శివ ప్రసాద్, డా'' యన్. శ్రీనివాసరావు, డా'' జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన బీపీ నాయక్..

### ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ, నష్టపోయిన కుటుంబాలకు నాయక్ భరోసా ను కల్పించారు...

**ఖమ్మం/ వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్)**



బోనకల్: మండల కేంద్రంలోని చిరునోముల గ్రామవాసి నిమ్మ తోట వసంతరావు ఆదివారం ఉదయం తీవ్ర అనారోగ్యంతో మరణించారన్న వార్త తెలుసుకొని అతని పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించిన లికాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్.లి అనంతరం వసంతరావు కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మనోధైర్యంతో ఉండాలని, ఆడపిల్ల చదువును కొనసాగించాలని, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసానిచ్చారు.అనంతరం ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన ఆటో డ్రైవర్ వేమ గురుమూర్తి కుటుంబ సభ్యులను పరామర్శించి, గురుమూర్తికి ఇద్దరు ఆడపిల్లలు, ఒక కొడుకు అందరూ చిన్నపిల్లలే అవ్వడం, ఏకైక కుటుంబ పెద్ద కోల్పోవడంతో అధైర్య పడద్దని పిల్లల చదువుల్ని కొనసాగించాలని వారి చదువులకు సాయపడుతూ కృషి చేస్తామని తనవంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గురుమూర్తి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూలకాలపు రవి, రాజేష్,సాయి గోపి రఘు తదితరులు పాల్గొన్నారు.బోనకల్: స్థానిక మండల కేంద్రంలో ఇటీవల ప్రమాదవశాస్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కాలును కోల్పోయిన చింతల పండు కుటుంబాన్ని యువనేత బీపీ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు లు పరామర్శించారు.పండు పాక్షికంగా అంగవైకల్యం చెందినప్పటికీ మనో ధైర్యాన్ని కోల్పోవద్దని త్వరగా కోలుకొని నిర్భయంగా జీవితాన్ని కొనసాగించాలని కోరుతూ తనవంతుగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. బీపీ నాయక్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాలి శ్రీనివాసరావు, అవేటి చక్రధర్, గాలి రాముడు, గుగులోత్ వేణు, గుగులోత్ వెంకటేశ్వర్లు, చింతల శ్రీను, మరీదు శ్రీకాంత్, సుమన్, గుగులోత్ గోపి, ఉపేందర్, బాణోత్ గోపి, తరుణ్, గోపి మరియు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్థవంతమైన సేవలు అందాలి .....

## అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

### పి.హెచ్.సి లో అందుబాటులో ఉన్న డ్రగ్స్ (మందుల) వివరాలతో బోర్డు ఏర్పాటు..

### బయోమెట్రిక్ ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు..

### గర్భిణీ మహిళల ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ పై దృష్టి సారించాలి..

### వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్..

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్)**



ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య విభాగం ద్వారా రోగులకు సమర్థవంతమైన సేవలు అందాలని, ఆ దిశగా జిల్లాలో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్య శాఖపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి జిల్లాలోని 26 పి.హెచ్.సి. లు, 4 అర్బన్ పి.హెచ్.సి. లలో అందుబాటులో ఉన్న మందుల వివరాలతో బోర్డులను రేపటి వరకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం జిల్లాలో వైద్య శాఖ పట్ల ప్రత్యేక శ్రద్ధ జిల్లా యంత్రాంగం చేపట్టిందని, ఎక్కడ చిన్న పొరపాటు, తప్పు జరిగినా కఠినంగా చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ సంబంధించి జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రుల తనిఖీ చేసి రిజిస్ట్రేషన్, రెన్యువల్స్, అక్కడ ఉన్న సౌకర్యాలను పరిశీలించి, నవంబర్ చివరి నాటికి నివేదిక సమర్పించాలని అన్నారు. పి.సి.పి.ఎన్.డి.టి క్రింద స్కానింగ్ సెంటర్ల తనిఖీలు వారం రోజులలో పూర్తి చేయాలని అన్నారు.ప్రతి పి.హెచ్.సి. లో బయో మెట్రిక్ అటెండెన్స్ ద్వారా వైద్యులు, సిబ్బంది హాజరు నమోదు చేయాలని, పి.హెచ్.సి. వారీగా సిబ్బంది హాజరు వివరాలను సమర్పించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఫీల్డ్ స్థాయిలో వెళ్ళే సిబ్బంది లైవ్ లోకేషన్ తీసుకోవాలని అన్నారు. టీబీ కేసుల గుర్తింపు, వారికి అవసరమైన చికిత్స అందించడం, మొదలగు కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని అన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ చేయించి వారికి టీకాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని అన్నారు. ఫస్ట్ టైం ఏ.ఎన్.సి. రిజిస్ట్రేషన్ తక్కువగా ఉన్న పి.హెచ్.సి. కేంద్రాల పరిధి పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అనీమియా కేసులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.హై రిస్క్ ప్రెగ్నెన్సీ కేసుల ప్లానింగ్ పక్కగా జరిగేలా చూడాలని అన్నారు. గర్భిణీ మహిళలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందాలని, అనీమియా ఉన్న మహిళల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. మొదటి కాన్పు జరిగే మహిళలను సాధారణ ప్రసవాల దిశగా ప్రోత్సహించాలని, వారిచే సబ్ సెంటర్ల పరిధిలో అవసరమైన వ్యాయామం, యోగా చేయించాలని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో డిసెంబర్ నుంచి మార్చి వరకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. పిల్లలకు సంబంధించి కనీస వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించాలని అన్నారు.ాఠశాలల్లో పిల్లలకు కనీస వైద్య పరీక్ష నిర్వహించాలని, సమస్యాత్మకంగా ఉన్న పిల్లలకు వైద్యుల ఆధ్వర్యంలో జనరల్ ఆస్పత్రిలో అవసరమైన పరీక్షలు నిర్వహించి మెరుగైన చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా టిబి అధికారి డా. వి. సుబ్బారావు, డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ. డా. సైదులు, వైద్య ఆరోగ్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలి



... సీజన్ వ్యాధులపై ప్రజలను చైతన్యవంతులను చేయాలి
... వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి .... చలి మంటలతో శ్వాస సంబంధమైన సమస్యలు
..... ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు
.... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 5 అక్షరం న్యూస్**
వైద్య సిబ్బంది ముందస్తుగానే ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించడం ద్వారా వ్యాధులు వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గంగోలి అన్న ప్రసన్న కుమారి సూచించారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను చైతన్య వంతులను చేయడం ద్వారా వ్యాధుల నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆమె ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రసన్న కుమారితో అక్షరం న్యూస్ ప్రతినిధి మంగళవారం ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు.శీతాకాలం నేపథ్యంలో ముఖ్యంగా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు. చలి నుండి రక్షించుకునేందుకు ప్రజలు స్వెటర్, మాస్కు ధరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో చలి మంటలకు దూరంగా ఉండాలన్నారు. రబ్బర్, ప్లాస్టిక్, టైర్లు వంటి వాటితో చలి మంటలు పెట్టడం వల్ల అందులో నుండి వచ్చే కార్బన్డయాక్సైడ్ కారణంగా శ్వాస సంబంధ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.
మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు చలి మంటలు పెట్టకుండా ప్రజలకు తగిన సూచనలు జారీ చేయాలని కోరారు.ప్రస్తుతం జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది మందులు అందుబాటులో ఉన్నాయని ప్రాథమిక చికిత్సలకు అవసరమైన పరికరాలు కూడా ఉన్నాయని తెలిపారు. వైద్య సిబ్బంది సకాలంలో తమ విధులకు హాజరై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి, వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బస్తి దావఖానల్లో సరైన వైద్య సేవలు లభించని పక్షంలో ప్రజలు తమను నేరుగా సంప్రదించాలని కోరారు.మెరుగైన చికిత్స అవసరం ఉంటుంది అనుకున్నప్పుడే బాధితులను జిల్లా కేంద్ర ఆసుపత్రికి రెఫర్ చేయాలని సిబ్బందిని కోరారు. సాధ్యమైనంతవరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు అంకితభావంతో వైద్య సిబ్బంది అందించాలని సూచించారు.ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలు పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని కోరారు

## మా సమస్యలను పరిష్కరించండి..

### సబ్ ట్రెజరీ కార్యాలయం ముందు పెన్షనర్ల ధర్నా




**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 05(అక్షరం న్యూస్):**
పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఎన్ని విజ్ఞప్తులు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భీమదేవరపల్లి ఎస్ టి ఓ కార్యాలయం ముందు హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ గిరి వీరన్న అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాట కార్యక్రమానికి రాష్ట్ర సంఘం పిలుపునిచ్చిందని అన్నారు. మొదటి దశలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ ట్రెజరీ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు, రెండో దశలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా కార్యక్రమాలు చేసి జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. పెన్షనర్లకు సంబంధించిన 15 డిమాండ్లతో పోరాట కార్యక్రమం నోటీసును ప్రభుత్వానికి రాష్ట్ర సంఘం సమర్పించిందని పెండింగ్ లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు.జిల్లా బాధ్యులు పరికిపండ్ల వేణు మాట్లాడుతూ బకాయి ఉన్న డి ఆర్ లను వెంటనే విడుదల చేయాలని, మెరుగైన ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని, 20 ఏండ్ల సర్వీసుకు పూర్తి పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు.రూ.398 వేతనంతో పనిచేసిన సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, వేతన సవరణ కమిషన్ నివేదికను తెప్పించుకుని అమలు ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల బాధ్యులు సదానందం, టీవీఎస్ రెడ్డి, దేవరాజం, శ్యాంసుందర్ రెడ్డి, రామచంద్రం, రాజేంద్రము, వెంకట్రామ్ నరసయ్య, సత్యనారాయణ, రాజేశం, చేరాలు, లింగమూర్తి, కొమురయ్య, సిహెచ్ చేరాలు, ఎం రామస్వామి, వెంకటస్వామి, రామయ్య, ఎండి అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### సీఐ కోండ్ర శ్రీనివాస్....



**హుస్నాబాద్/సిద్దిపేట అక్టోబరు 05(అక్షరం న్యూస్ )**
విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హుస్నాబాద్ సీఐ కోంద్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని ఆర్.బి గార్డెన్ లో అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో కళాశాలలో అత్యధిక మార్కులు సాదించిన మొదటి ,ద్వితియ సంవత్సరాల విద్యార్థులకు రెండు వేల నగదుతో పాటు కళాశాల జ్ఞాపికలు అందజేసి వారిని అభినందించారు.అనంతరం సీఐ మాట్లాడుతూ విద్యార్థులందరూ ,విద్యార్థి దిశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధన దిశలో ప్రయత్నాలు చేయాలన్నారు. మనిషి జీవితంలో విద్యార్థి దిశ ముఖ్యమైనదని, ఈ సమయంలోనే చదువుకు సమయం కేటాయిస్తే భవిష్యత్తులో బాగుపడతారని, లేకుంటే జీవితంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు ఆకతాయిల అల్లర్లు, పొగడ్తలకు పడిపోయి మోసపోవద్దన్నారు. హుస్నాబాద్ ప్రాంతం లోని నిరుపేద కుటుంబంలో పుట్టిన ఈ విద్యార్థులను చదివిపించేందుకు వారి తల్లి తండ్రులు పడుతున్న శ్రమను మరిచిపోవద్దని వారికి ఎలాంటి అవసరాలు వచ్చినా లోన్ యాప్స్ ద్వార లోన్లు తీసుకోవద్దన్నారు. బెట్టింగ్ లు గంజాయి, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని వాటికి బానిస కావద్దన్నారు. ప్రతీ విద్యార్థి వారికి ఉన్న హక్కులు, చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన కళాశాల యాజమాన్యాన్ని సి ఐ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను సరైన దారిలో నడిపించాల్సిన బాద్యత విద్యార్థుల తల్లితండ్రుల తర్వాత అధ్యాపకులకే ఉంటుందని గుర్తు చేశారు. ప్రతీ విద్యార్థి తన భవిష్యత్తును,కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాలన్నారు.ఎవరూ కూడా చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడవద్దని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిమిక్రీ,మెజీషియన్ మామిడి చందు చేసిన విన్యాసాలు విద్యార్థులతో పాటు చూపరులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేముల గణేష్, అధ్యాపక బృందం వేముల సమత, రాజేంద్ర ప్రసాద్, సుజాత,మనూష,మమత,ప్రవీణ్,అనిత తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు పేకాటరాయుళ్ల అరెస్ట్

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 05(అక్షరం న్యూస్):**
పేకాట స్థావరం పై దాడి చేసి నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన మండలంలోని ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం ముత్తారం గ్రామంలో విలేజ్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా హవల్దార్ పల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతూ నలుగురు పట్టుబడ్డారు. ఈ మేరకు నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.9,400 నగదు,3 సెల్ ఫోన్లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో ముత్తారం గ్రామానికి చెందిన ఎల్ది మోహన్, నద్దునూరి కరుణాకర్, వడ్డేపల్లి శ్రీనివాస్, ఎర్రబెల్లి గ్రామానికి చెందిన అతి కన్నయ్య ఉన్నారు.



## పట్టభద్రులు అందరికీ 1 రూపాయికే 5లక్షల ఇన్సూరెన్స్.

### -కరీంనగర్ మాజీ మేయర్ రవిందర్ సింగ్

**హుస్నాబాద్,/సిద్దిపేట నవంబర్ 05(అక్షరం న్యూస్ )**



కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, వరంగల్ జిల్లాలలోని పట్టభద్రులు అందరితో పాటు ప్రభుత్వ, ప్రయివేట్ ఉపాధ్యాయులకు రూ 1రూపాయికే 5లక్షల రూపాయల ప్రమాద భీమా (ఇన్సూరెన్) చేయిస్తామని కరీంనగర్ మాజీ మేయర్ రవిందర్ సింగ్ అన్నారు. మంగళవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రైవేట్, ఉపాధ్యాయులు ,పట్టభద్రులుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తన రాజకీయ ప్రస్థానాన్ని వారితో పంచుకున్నారు. తాను కరీంనగర్ మేయర్ ఉన్నప్పుడు 1 రూపాయికే నల్లా కనెక్షన్తో పాటు ఒక్క రూపాయికే అంత్యక్రియలకార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ఆ సందర్భంలో దేశ వ్యాప్తంగా మున్సిపల్ సమీక్ష సమావేశంలో ప్రధాన మంత్రి మోడీదఆధ్వర్యంలో జరిగిన మున్సిపల్ సమావేశంలో అప్పటి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు కరీంనగర్ ను గుర్తు చేస్తూ తనను అభినందించిన విషయాన్నిగుర్తు చేశారు. వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీలో దిగుతున్నానని తనను ఆశీర్వదిస్తే ఎమ్మెల్సీగా పట్ట భద్రులు, ప్రభుత్వ-ప్రయివేట్ టీచర్ల సంక్షేమానికి దేశంలో ఎక్కడా లేని విధంగా సంస్కరణలు తీసుకొస్తానన్నారు.

## రాష్ట్రంలో రేపటి నుంచి ఒంటి పూట బడులు మొదలు కానున్నాయి.

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ నవంబర్5(అక్షరం న్యూస్)**
గంగారం మండలంలోని రాష్ట్ర ప్రభుత్వం చేయనున్న కులగణన సర్వేలో ప్రభుత్వ ప్రాథమిక స్కూళ్ల టీచర్లను వినియోగించుకోనుంది. ఈ నేపథ్యంలోనే ప్రైమరీ స్కూల్స్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పని చేస్తాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ స్కూళ్లకు ఇది వర్తిస్తుందని తెలిపింది. ఆయా స్కూళ్ల టీచర్లు మూడు వారాలపాటు కుల గణనలో పాల్గొంటారని, కాబట్టి ప్రాథమిక పాఠశాలలు మధ్యాహ్నం వరకే పనిచేస్తాయని పేర్కొంది. ప్రాథమిక పాఠశాలలు ఒంటి గంట వరకు పనిచేసిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టాల్సిందేనని ఆదేశించింది. ఈ నేపథ్యంలో సర్వే పూర్తయ్యే వరకు ఈ ఒంటిపూట బడులు కొనసాగనున్నాయి. ఈ సర్వేను ఈ నెల 30 వరకు పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 36,559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, 3,414 మంది ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సేవలను కుల గణనకు వినియోగించుకుంటున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అయితే ఈ ఒంటిపూట బడులు కేవలం ప్రైమరీ పాఠశాలలకే వర్తించనుందని, హైస్కూళ్లు మాత్రం యథావిధిగా కొనసాగుతాయని ప్రభుత్వం పేర్కొంది



## విద్యుత్ షాక్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ )నవంబర్ 05:**
విద్యుత్ షాట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని గబ్బెట గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పెండెల నరేష్- సరిత దంపతులు ఉదయం ఇంటి పనులు ముగించుకోని వ్యవసాయ క్షేత్రంలో పనిచేయడానికి వెళ్లారు, మధ్యహ్నం సమయంలో విద్యుత్ షాట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో నుండి పొగలు- మంటలు రావడంతో స్థాని కులు గుర్తించి కుటుంబసభ్యులకు సమా చారం అందించారు. దీంతో భాదితులు హుటాహుటిని ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంటిలోని సామాగ్రితో పాటు రూ.35వేలు నగదు మంటల్లో కాలిబూడిదైనట్లు భాదితుడు నరేష్ బోరున విలపిస్తు తెలిపాడు. విషయం తెలుసుకున్న ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి కట్ల సందానందం భాధిత కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరమార్శించి ఓదార్చారు. భాధిత కుటుంభాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆధుకోవాలని ఆయన కోరారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ25 కిలోల బియ్యం సాయం

**ఎన్టిపిసి, నవంబర్ 5:**
రామగుండం కార్పొరేషన్ మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీకలో నిరుపేద కుటుంబానికి చెందిన కాసుల రాజేందర్ ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ మంగళవారం నాడు తమ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులతో కలిసి మృతుడు కాసుల రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు కాసుల రాజేందర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు తమ సమతా ఫౌండేషన్ అండగా ఉంటుందని భరోసా నింపి, తక్షణ సహాయంగా 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టీపీసీ కమిటీ సభ్యులు ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, జిమ్మిడీ శాంతి కుమార్, ఛందనగిరి శివ ప్రసాద్ మృతుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థత..

**...మాజీ మంత్రి పరామర్శ**

**...కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు కలుషిత ఆహారం**

**..60 మంది విద్యార్థులు అస్వస్థకు గురైయిన స్పందించని ప్రభుత్వం**

**..ఇది ప్రజా పాలన కాదు విద్యార్థులపై ప్రతీకార పాలన**

**..బిఆర్ఎస్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్**

**పెద్దపల్లి టౌన్ నవంబర్ 05 అక్షరం న్యూస్**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు విద్యార్థులకు సొంతంగా ఇల్లు నిర్మించుకున్న వారికి ఏ ఒక్కరికి రక్షణ లేకుండా పోయిందని బిఆర్ఎస్ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు వాంకిడి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో నిమ్స్ ఆసుపత్రిలో వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న 9వ తరగతి విద్యార్థిని శైలజను పరామర్శించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు అనంతరం వారు మాట్లాడుతూ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకెడి గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయ్యి అస్వస్థకు గురైతే ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేకపోవడం విచారకరమని అన్నారు స్థానికంగా ఉన్న ఆసుపత్రుల్లో విడతల వారీగా విద్యార్థులను చేర్చి చేతులు దులుపుతున్నారు తప్ప వారికి మెరుగైన వైద్యం అందించడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం దారుణమైన నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల నేడు నిమ్స్ లో ముగ్గురు విద్యార్థులు ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్నారని గుర్తు చేశారు హైదరాబాద్ ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మరొక విద్యార్థినికి మంచిర్యాల జిల్లా కు చెందిన 8 మంది విద్యార్థులు ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థులు చికిత్స పొందుతున్నారని వాస్తవాలను దాచి పెట్టే క్రమంలో పిల్లల ప్రాణాల మీదకు తెచ్చారన్నారు నిమ్స్ లో ఓ విద్యార్థినికి డయాలిసిస్ చేయాల్సిన పరిస్థితి నెలకొందని మరో విద్యార్థిని ఎమర్జెన్సీ లో ఆక్సిజన్ పై చికిత్స పొందుతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు అభం శుభం తెలియని విద్యార్థులను ఇదెక్కడి కష్టం అన్నారు ఆ తల్లిదండ్రుల ఆవేదన ఎవరు అర్థం చేసుకుంటారు ప్రభుత్వాన్ని నిలదీశారు 31వ తేదీన విద్యార్థులు అస్వస్థతకు గురై ఆరు రోజులు అవుతుందని బడిలో ఉండాల్సిన విద్యార్థులు ఆసుపత్రి పాలై చికిత్స పొందుతుంటే పట్టించుకోక పోగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్రం చూస్తుందని మాజీ మంత్రి అన్నారు ఇప్పటి వరకు ఒక మంత్రి కాని ఎమ్మెల్యే కాని అధికారులు కాని వచ్చి విద్యార్థుల కుటుంబాలకు భరోసా ఇవ్వలేదని సకాలంలో ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించి ఉంటే పరిస్థితి ఇక్కడిదాకా వచ్చేది కాదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాలలో ఫుడ్ పాయిజన్ కేసులు పెరుగుతున్నాయని పిల్లల ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి నెలకొందని ప్రధాన ప్రతిపక్షంగా ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూనే వచ్చాం కాని ఈ ముఖ్యమంత్రి నిమ్మకు నీ రెత్తినట్టు వివరిస్తున్నాడని ఈ సంఘటనలపై ఒక సమీక్ష చేయలేదని ప్రశ్నించారు ఆశ్చర్యం ఏమిటంటే ఈ విద్య శాఖ ముఖ్యమంత్రి దగ్గరే ఉందని రోజు రోజుకు దిగజారుతున్న విద్యావస్థను నిలబెట్టే ప్రయత్నం చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు కేసీఆర్ పాలనలో ఘనకీర్తి సాధించిన తెలంగాణ గురుకులాలు నేడు గురుకులాలపై విద్యార్థులు వారి తల్లిదండ్రులు నమ్మకం కోల్పోతున్నారు అని అన్నారు మరోవైపు వరుసగా ఆత్మహత్యలు ఫుడ్ పాయిజన్ సంఘటనల వల్ల గురకులాల ప్రతిష్ఠ దిగజారిందని ప్రభుత్వ నిర్లక్ష్యం విద్యార్థులకు శాపంగా మారుతుంది అన్నారు రేవంత్ రెడ్డి పాలనలో ఉపాధ్యాయులు లేక 1800 పాఠశాలలు మూతపడ్డాయని ఇప్పటి వరకు 600 మంది విద్యార్థులు ఆసుపత్రి పాలు కాగా 40 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజా పాలన అంటూ ప్రతీకార పాలన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థుల సంక్షేమం గురించి ఆలోచనే లేదన్నారు ఇంకా ఎంత మంది విద్యార్థుల ప్రాణాలు బలి కోరుతుందో ఈ ప్రభుత్వం విద్యార్థులు ఆసుపత్రి పాలు కావడానికి పూర్తి కారణం ప్రభుత్వానిదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అన్నారు ఇకనైనా కళ్ళు తెరిచి 60 మంది విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని గురుకులాల్లో ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు రాష్ట్ర పర్యటనకు వస్తున్న రాహుల్ గాంధీ ఈ పది నెలల కాలంలో రేవంత్ రెడ్డి వ్యవస్థలను ఎలా భ్రష్టు పట్టించారో ప్రజలు తెలుసుకోవాలని అన్నారు ఆహారం కలుషితం కావడం వల్ల పాఠశాల విద్యార్థులు ప్రాణాలను కోల్పోవాల్సిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో వచ్చిందని ఆదివాసీలకు దీపావళి పండుగ పెద్ద పండుగ ఈ సందర్భంగా 60 మంది ఆదివాసుల కుటుంబాల్లో అంధకారం నింపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారుద.



## లేఔట్ క్రమబద్ధీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నవంబర్ 15 నాటికి రెండవ స్థాయి లాగిన్ లో దరఖాస్తులను పూర్తి చేయాలి**

**ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -05 అక్షరం న్యూస్**

జిల్లాలో పెండింగ్ లే ఔట్ క్రమబద్ధీకరణ దరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, పెద్దపల్లి జిల్లాలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఎల్ 1 లాగిన్ ప్రక్రియ చివరి దశకు చేరుకుందని, పెండింగ్ ఉన్న దరఖాస్తులను వారం రోజుల లోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెండవ స్థాయి లాగిన్ ఎల్ 2లో ఉన్న దరఖాస్తులను నవంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. స్క్రూటినీ పూర్తి చేసుకున్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులకు క్రమబద్ధీకరణ ఫీజు వివరాలను దరఖాస్తుదారులకు తెలియజేసి వారిని ఫాలో అప్ చేస్తూ వేగవంతంగా ప్రభుత్వానికి క్రమబద్ధీకరణ రుసుము చెల్లించేలా చూడాలని, రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు క్రమబద్ధీకరణ ప్రొసీడింగ్స్ లను పంపిణీ చేయాలనికలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, డి . ఎల్ .పి. ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు అందేలా పటిష్ట కార్యాచరణ

**..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలిలిధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి**

**లిలిపెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో దివ్యాంగులకు ఏర్పాటు చేసిన నిర్ధారణ శిబిరం , ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ -05 అక్షరం న్యూస్,**



జిల్లాలోని అర్హులైన దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు అందే విధంగా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో అలింకో సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల పంపిణీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిర్ధారణ శిబిరాన్ని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, నవంబర్ 5, 6, 7 తేదీలలో జిల్లాలో దివ్యాంగుల ఉపకరణాల పంపిణీ కోసం ప్రత్యేక నిర్ధారణ శిబిరాలను 3 అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రత్యేక నిర్ధారణ శిబిరానికి వచ్చిన ప్రతి దివ్యాంగుడికి అర్హత మేరకు అవసరమైన ఉపకారణాలు అందేలా వివరాలు పక్కాగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, ప్రతి రోజు వడ్ల తేమ శాతం రికార్డు చేయాలని, ప్రమాణాల ప్రకారం 17 శాతం తేమ రాగానే వడ్లు కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపి.ఎం.ఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బులు చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో వర్షం వస్తే రైతులకు ధాన్యం నష్టపోకుండా వెంటనే టార్పాలిన్ కవర్లు అందజేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం లికమాన్ పూర్ మండలం పెరపల్లిలి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, మార్కెట్ సెక్రటరీ పృధ్వీరాజ్ , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రీజనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పదోన్నతి సాధించిన కేదార్ రంజన్ కు గుర్తింపు యూనియన్ నాయకుల సత్కారం



**జ్యోతి నగర్ నవంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండుకు రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా పదోన్నతి ఇచ్చి సదరన్ రీజియన్ అదనపు బాధ్యతలు కేటాయించినందుకు గాను మంగళవారం ఎన్టిపిసి గుర్తింపు యూనియన్ ఐఎన్టియుసి ఎన్టిపిసి మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రాజేశ్వర్ ఈడి కార్యాలయంలో సత్కరించారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. స్వీట్లు తినిపించి తన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈడి సేవలను వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిద్ధార్థ గుర్తింపు యూనియన్ నేతలు సంధినేని గోపాలరావు రమేష్ రాజేశం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ యూనియన్లకు యజమాన్యాలకు మధ్య సంబంధాలు కొనసాగించాలని అన్నారు. ఉత్పత్తి ఉత్పాదకతకు పాటుపడాలని కలిసి పని చేయాలని సూచించారు.

## ఇంటింటి సర్వేకు ప్రజలు ఇబ్బందితో సహకరించండి




**జ్యోతి నగర్ అక్టోబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస**

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి,రాజకీయ ,కుల సర్వే ( సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లకు ఎన్ టి పి సి మిలీనియం హాల్లో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ, రామగుండం మండల తహసీల్దార్ కుమార స్వామి, రామగుండం నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమీషనర్ రాజలింగు, మండల విద్యాధికారి గడ్డం చంద్రయ్య , ఎ సి పి శ్రీధర్ ప్రసాద్, టి పి ఎస్ నవీన్ సూపరింటెండెంట్ ఆ%శీ% జనేయులు, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ లింగారెడ్డి శిక్షణ ఇచ్చారు.కాగా రేపటి నుండి ఇంటింటికి వస్తున్న సిబ్బందికి పూర్తి వివరాలు అందించి సహకరించాలని గృహస్థులను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ కోరారు. ఆధార్, ఆహార భద్రతా కార్డు, ధరణి తదితర వివరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## ములుకనూరు ప్రజా గ్రంథాలయం.. భవిష్యత్తు విజ్ఞాన భాండాగారం

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 05(అక్షరం న్యూస్):**




ములుకనూరు ప్రజా గ్రంథాలయంలో విద్యుత్ శాఖ రిటైర్డ్ ఉద్యోగులు సీఈ మోహన్ రావు, డిఈ సుబ్రహ్మణ్యం రూ .30 వేల విలువ గల బుక్స్, రీడింగ్ చైర్స్, పెన్నులు లైబ్రరీలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారికి అందించారు. ఈ సందర్భంగా లైబ్రరీ నిర్వహణ తీరును ప్రశంసించారు. ఇలాంటి గ్రంథాలయాలు ప్రతి మండలంలో ఏర్పాటు చేసుకొని విద్యార్థులందరికీ కూడా తమ వంతు సహకారం అందించేందుకు ఆయా ప్రాంతాలలోని రాజకీయ నాయకులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు ముందుకు రావాలని కోరారు. వారితో పాటు హనుమకొండ సాంబారెడ్డి, డిఈ వంశీ, ఏఈ లక్ష్మణ్ నాయక్, మడికొండ ఏఈ, వేలేరు ఏఈ, కొత్తకొండ ఏఈ, గ్రంథాలయ చైర్మన్ వంగ రవీందర్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి లక్ష్మయ్య, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, మాడుగుల కొమరయ్య, విద్యార్థినీ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## చేనేత పద్మ సమైక్య జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా మాటేటి సతీష్.. ఉపాధ్యక్షులుగా వొడ్నాల రమేష్





**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 5 అక్షరం న్యూస్:**

చేనేత పద్మ సమైక్య పెద్దపల్లి జిల్లా యువజన సంఘం అధ్యక్షులుగా మాటేటి సతీష్ ను కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన వొడ్నాల రమేష్ ను ఉపాధ్యక్షులుగా నియమించినట్లు చేనేత పద్మ సమైక్య రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కొండ రామ్మోహన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మాపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన చేనేత పద్మ సమైక్య రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కొండ రామ్మోహన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేద్దాం

**సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, పెద్దపెల్లి డివిజన్ నాయకుడు తూళ్ల శంకర్ పిలుపు**

**జ్యోతి నగర్ నవంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ఎన్ టి పి సి లేబర్ గేటు వద్ద మంగళవారం అమరవీరుల వారోత్సవ సభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య,పెద్దపల్లి డివిజన్ నాయకులు తూళ్ల శంకర్ మాట్లాడుతూ1969 నుండి నేటివరకు పోట్ల రామనర్సయ్య, జేసిఎన్ ప్రసాద్, రామచంద్రయ్య, రంగపల్లి, మారోజు వీరచంద్రశేఖర్, దొరన్న లాంటి వారు అనేకమంది అనారో గ్యంతో మరణించారని అన్నారు. వీరే కాకుండా భారత విప్లవోద్యమంలో ఇంకా అనేకమం ది ఉన్నత చదువులను, సుఖవంతమైన జీవితాలను వదిలిపెట్టి భూమి, భుక్తి,విముక్తికై జరిగిన పోరాటంలో తమ అమూల్యమైన ప్రాణాలను సమ సమాజ స్థాపనకై త్యాగం చేశారని కొనియాడారు. ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం పెంద్యాల నారాయణ లాంటి ఎంతో మంది అమరవీరులు తమ ఊపిరి ఉన్నంతకాలం విప్లవోద్యమంలో సైనికులుగా పనిచేశారు.అమరవీరులు మనకందించిన స్ఫూర్తితో వారు ఆశించి న నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం కొరకు ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని వారన్నారు. ఈనెల 9వ తారీఖున ఎన్ టి పి సి లొ పట్టణంలో జరిగే అమరవీరుల సంస్మరణ సభకు అత్యధిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. లిఈ కార్యక్రమంలో సీపీఐ( ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా టి యు సి ఐనాయకులు ఇనుగాల రాజేశ్వర్, కలవల రాయమల్లు, మాటేటి పోషం, లక్ష్మణ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేశవాపురం గ్రామంలో సమగ్ర సర్వే చేస్తున్న సెక్రెటరీ లావణ్య..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని కేశవాపురం గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే కార్యక్రమాన్ని మంగళ వారం గ్రామ కార్యదర్శి లావణ్య చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ సర్వేకు సంబంధించిన పోస్టర్లను అంటిస్తున్నారు. ఈనెల ఆరవ తేదీ నుండి సర్వే ప్రారంభం కానుండటంతో ముందస్తుగా పోస్టర్లను అంటిస్తు న్నారు.. ఇంటి వద్ద స్టిక్కర్లు అంటించారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారులనుఅభినందించి శాలువాతో సత్కరించిన ఐటీడీఏ పీవో బి రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 5 /అక్షరం న్యూస్ : ప్రభుత్వ కళాశాల మరియు పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు మడకం శ్రీవిద్య దొర 800 మీటర్ల లాంగ్ జంప్, ఎస్.కె. అఫ్రీన్ షాట్ పుట్ మరియు బి పృద్వీక 600 మీటర్ల లాంగ్ జంప్ లో రాష్ట్రస్థాయికి సెలెక్ట్ అయిన వీరు నేషనల్ కు వీరు డిసెంబర్ నెలలో ఒడిస్సా రాష్ట్రం భువనేశ్వర్ లో జరిగే జాతి స్థాయి క్రీడల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. మంగళవారం నాడు సాయంత్రం తన ఛాంబర్ లో రాష్ట్రస్థాయిలో క్రీడల్లో పాల్గొన్న వీరు ముగ్గురిని అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ గిరిజన పిల్లలు తప్పనిసరిగా ఒడిశా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి క్రీడలలో మెడల్స్ సాధించి మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని ఆయన వారిని ఆశీర్వదించారు. జాతీయ స్థాయి క్రీడలకు సెలెక్ట్ అయిన విద్యార్థినిలకు ఐటీడీఏ తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన అన్నారు. క్రీడాకారుల కోచ్ గిరి ప్రసాద్, పునేం కృష్ణ దొర, ముర్ల రమేష్ రెడ్డి,, పాయం రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్..**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 5/ అక్షరం న్యూస్ : గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం 12వ తేదీన జరిగే కలెక్టరేట్ ధర్నా లో ప్రతి పంచాయతీ కార్మికుడు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ నర్సారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కాపుల రవి అధ్యక్షతన జరిగిన పంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డిలు మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కరించకుండా వాయిదా వేయగా నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కూడా సంవత్సరం పూర్తిగా వస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పట్ల నిమ్మక నీరెత్తినట్టు వ్యవహ రి ఇస్తుందని ఎన్నికల ముందు జరిగిన 34 రోజుల నిరవధిక దీక్షలో పాల్గొన్న ఆనాటి కాంగ్రెస్ నాయకులు నేటి ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి మేము అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికుల సమస్యలన్నీ సమగ్రంగా పరిశీలిస్తామని పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు వాటిని మరిచిపోయినటువంటి పరిస్థితి కనపడుతున్నదని రేపు జరిగే జిల్లా కలెక్టర్ ధర్మాన్ని జయప్రదం చేయాలని అలాగే ఈ నెల 12వ తేదీన ములుగులోసీతక్క మంత్రి ఇంటి ముందు జరిగే ధర్నాను కూడా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ప్రధానంగా కార్మికులు కనీస వేతనం 26,000 అమలు కావటం లేదని పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యం అందరికీ కల్పించబడటం లేదని అర్హులైన వారిని పర్మినెంట్ చేస్తామని పని భద్రత కల్పిస్తామని మల్టీపర్పస్ డ్యూటీలు ఎత్తివేస్తామని అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు పట్టించుకోవడం లేదని దీన్ని నిరసిస్తూ జరిగే ధనాన్ని జయప్రదం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో సిఐటియు కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి గ్రామపంచాయతీ నాయకులు కార్మికులు పాల్గొన్నారు

## నేడు ఇంటింటి కుటుంబ సర్వేను ప్రారంభించనున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రంగారెడ్డి / రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 05/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) కార్యక్రమాన్ని ఈ నెల 6వ తేదీన ప్రారంభించడం జరుగుతుందని కమిషనర్ కృష్ణ మోహన్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. సర్వే ప్రారంభోత్సవానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కోకాపేట్ కమ్యూనిటీ హాల్లోకి రావడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్, వెట్కస్ ఛైర్మన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ మెంబెర్స్, అధికారులు, ప్రజలు, ప్రింట్, ఎలక్ట్రానిక్, మీడియా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

# రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని ఎస్ టి ఓ కార్యాలయం ముందు పెన్షనర్ల ధర్నా,మెమోరాండం సమర్పణ




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 5/ అక్షరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు భద్రాచలం సబ్ ట్రెజరీ అధికారి కార్యాలయం ఎదుట ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు కె ఎస్ ఎల్ వి ప్రసాద్ చల్లగుల్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన మెమోరాండమును ఏ టి ఓ విష్ణు రావు, ఎస్ టి ఓ టి సుభద్ర గార్లకు అందజేసి మెమోరాండంను ముఖ్య కార్యదర్శి తెలంగాణ ప్రభుత్వముకి పంపించవలసినదిగా కోరారు. ఈ ధర్నాను ఉద్దేశించి అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ కుబేరులో పెండింగులో ఉన్న అన్ని రకాల ఏరియర్స్ బిల్లులను వెంటనే చెల్లించాలని. పి ఆర్ సి రిపోర్టును తెప్పించుకొని వెంటనే పిఆర్సిని అమలు చేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు చల్లగుల్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ కమ్యు టేషన్ను కోర్టుకు పోయిన వారికే కాకుండా జనరలైజ్ చేసి కోర్టుకు పోని వారికి కూడా వర్తింపచేయాలన్నారు. కమ్యూటేషన్ వాల్యు ఆఫ్ పెన్షన్ ని 15 సంవత్సరాలు కాకుండా 12 సంవత్సరాలకు రీస్టోర్ చేయాలన్నారు.

ఈ ధర్నాకు సౌహార్ద ప్రతినిధులుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల జేఏసీ నాయకులు కొత్తగూడెం జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు డెక్క నరసింహారావు, ప్రధాన కార్యదర్శి గగ్గూ రి బాలకృష్ణ, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ గార్లు హాజరై సత్వరమే సమస్యలు పరిష్కరించాలన్నారు.

### ధర్నాకి ముందు పెన్షనర్ల భారీ ప్రదర్శన

ముందుగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ నాయకులు సుబ్బయ్య చౌదరి, రాజబాబు, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, టీవీ చలం, దీకొండ వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ, శివ ప్రసాద్. విష్ణు మొలకల బదరీనాథ్. పోట్టా బత్తుల సత్యనారాయణ. తోట నాగేశ్వరరావు తదితరుల నాయకత్వంలో ప్రదర్శన నిర్వహించారు ఈ ప్రదర్శనలో పెన్షనర్ల యొక్క సమస్యలు పరిష్కరించాలని ప్లకార్డులు చేత పట్టి నినదించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరమ్మ, అన్నపూర్ణాదేవి, సుందర నవమని, చంద్రావతి, ఉమాదేవి, వీ రంగయ్య, పుప్పాల నరసింహారావు తదితర పెన్షనర్ల నాయకులుపాల్గొన్నారు.

# వర్గ పోరాటాలు నిర్మించడమే అమరజీవి కామ్రేడ్ బత్తుల భీష్మారావుకు మనమిచ్చే ఘన నివాళి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 5/ అక్షరం న్యూస్ : ప్రజా పోరాటాలు వర్గ పోరాటాలు నిర్మించడమే అమర జీవీ కామ్రేడ్ బత్తుల భీష్మారావు కు మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు . కామ్రేడ్ బత్తుల భీష్మారావు 39వ వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన సిపిఎం కార్యాలయం నందు జరిగింది. ముందుగా కామ్రేడ్ భీష్మారావు చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాచలం ఉమ్మడి నియోజకవర్గంలో పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించరన్నారు.పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ. అనేకమంది అమరవీరుల రక్త తర్పణతో భద్రాచలం డివిజన్ సిపిఎం ఉద్యమం నిర్మితమైందని, అమరవీరుల ఆశయాలను పునికి పుచ్చుకొని సిపిఎం ఉద్యమాన్ని నిలబెట్టుకోవడం, బలోపేతం చేసుకోవడమే వారికి మనమిచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి కే బ్రహ్మాచారి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి, యు జ్యోతి, నకిరిక%శీ%టి నాగరాజు, ఎ . రత్నం, సీనియర్ నాయకులు ఎం.వి.ఎస్ నారాయణ, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్,అజయ్ కుమార్,రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు..

# అధికార లాంఛనాలతో జవాన్ కొంగా సాయి చందర్ రావు అంతిమ వీడ్కోలు

**మృతదేహంపై జాతీయ జెండా కప్పిన జవాన్లు**

**పెద్దఎత్తున తరలివచ్చిన జనం**





భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 5/ అక్షరం న్యూస్ : ఏనుగుల దాడిలో అస్సాం రాష్ట్రంలోని ఆర్మీ క్యాంపు పరిసరాల్లో మృతి చెందిన జవాన్ కొంగా సాయి చందర్ రావు అంతి వీడ్కోలు అధికార లాంఛనాలతో మంగళవారం భద్రాచలంలో జరిగింది. మృతదేహాన్ని అస్సాం నుండి ప్రత్యేక విమానంలో హైదరాబాద్కు తరలించిన ఆర్మీ అధికారులు అక్కడ్నుంచి అంబులెన్స్లో స్వగ్రామమైన భద్రాచలంకు తీసుకొచ్చారు. తొలూత అస్సాంలో మృతదేహానికి నివాళ్లు అర్పించిన ఆర్మీ సిబ్బంది లాంఛనంగా విమానం వరకు విడ్కోలు పలికారు. అనంతరం హైదరాబాద్ లోని శంషాబాద్ విమానాశ్రయంలో వద్ద సైతం ఆర్మీ సిబ్బంది మృతదేహానికి నివాళ్లుర్పించి పుష్పాంజలి ఘటించారు. సాయిచందర్ మృతదేహం భద్రాచలం చేరుకున్న విషయాన్ని తెలుసుకున్న కుటుంబీకులు, బంధుమిత్రులుతండోపతండాలుగా తరలివచ్చి సంతాపం ప్రకటించారు. అస్సాం, హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాల నుండి కూడా వివిధ హెూదాల్లో విధులు నిర్వహించే ఆర్మీ జవాన్లు భద్రాచలం చేరుకుని ఆర్మీ వస్త్రధారణతో అంతి వందన సమర్పించి మృత దేహంపై జాతీయ జెండాను కప్పారు. అనంతరం బస్టాండ్ ఎదురుగా ఉన్న సిఎస్ఐ చర్చ్ బరియల్ గ్రౌండ్ క్రైస్తవ సాంప్రదాయ పద్ధతుల్లో ఖననం చేశారు. ఈ సందర్భంగా ఇంటి నుండి బస్టాండ్ బరియల్ గ్రౌండ్ వరకు అంతియాత్ర ఘనంగా సాగింది. మృతదేహాన్ని ఖననం చేసే క్రమంలో అప్పటికే కప్పి ఉంచిన జాతీయ జెండాను గౌరవంగా తొలగించిన జవాన్లు సాయి చందర్ రావు భార్యకు దానిని అప్పగించారు. ఆమె జెండాను అందుకుని గుండెలకు హత్తుకుని రోదిస్తున్న తీరును చూసిన కుటుంబీకులు, బంధుమిత్రులు, స్థానికులు బోరున విలపించారు. దేశరక్షణ సేవలో ఉన్న చందర్ రావు తన కుటుంబానికి జాతీయ జెండాను అందించి వెళ్లిపోయారని కన్నీరు మున్నీరయ్యారు. విధుల్లో నిబంద్ధత గల జవాన్ గా పేరున్న అతను అందరితో కలివిడిగా, స్నేహ పూర్వకంగా మెలిగే వాడని, మానవసంబంధాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చే జవాన్ చిన్న వయస్సులోనే కాలం చేయడం బాధాకరమని, ఆ కుటుంబానికి తీరనిలోటని అస్సాం ఆర్మీ క్యాంపు నుండి వచ్చిన జవాన్ రెహమాన్ తో పాటు పలువురు జవాన్లు అన్నారు. అతనితో ఉన్న సాన్నిహిత్య సంబంధంతో అస్సాం నుండి కూడా ఆర్మీ కుటుంబాలు తరలివచ్చాయి. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు, తల్లి ఉంది. జావాన్ మృతి వార్త తెలుసుకున్న భద్రాచలం సీఐ సంజీవరావుతో పాటు ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళ్లర్పించి అంతిమ వీడ్కోలులో పాల్గొన్నారు.

# రెబ్బవరం గ్రామంలో మొక్కజొన్న రైతులకు అవగాహన ...







## ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ

ఖమ్మం/ వైరా నవంబర్ 5 (అక్షరంన్యూస్)

వైరా మండల పరిధిలోని రెబ్బవరం గ్రామం నందు వైరా వ్యవసాయ సహాయ సంచాలకులు తుమ్మలపల్లి కరుణ శ్రీ, మండల వ్యవసాయ శాఖ అధికారి మంజుఖన్ వారు క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. మంగళవారం పర్యటనలో భాగంగా విత్తిన మొక్కజొన్న సాగు చేసే రైతులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ కరుణశ్రీ మాట్లాడుతూ విత్తిన మొక్కజొన్న లేసి రైతులు కంపెనీ నుండి అగ్రిమెంట్ బాండ్ తీసుకోవాలని, మాత్రమే మొక్కజొన్న వేయాలని సూచించారు. విత్తన ఏజెంట్లు చెప్పే మాటలు విని తీరక మొక్కజొన్నలు వేసుకొని విసుకు చెందుద్దని రైతులకు వివరించారు. ఖానాపురం గ్రామంలో రైతు నేస్తం కార్యక్రమనందు ఆసంగి పంటలో కలుపు నివారణ చర్యల గురించి శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో దొబ్బల నాగేశ్వరరావు, రాజు, నాగరాజు, నరేష్ ,అశోక్,షేక్ లాల్ మహమ్మద్, షేక్ ఇబ్రహీం, షేక్ దస్తగిరి, కృష్ణ, వెంకటేశ్వర్లు,

మండల విస్తరణ అధికారులు సైదులు, రాజేష్, వాసంతి, వెంకట నరసయ్య, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



ఓదెల/పెద్దపల్లి నవంబర్ 05(అక్షరం న్యూస్)

ఓదెల హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఆర్.సూర్యచంద్ర హుజురాబాద్ లో2. 11.2024 జరిగినటువంటి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 8 . 1 1 . 2 0 2 4 10.11.2024రోజులలో యాదాద్రి భువనగిరి జిల్లాలలో జరిగేటటువంటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థికి అభినందించారు

# గంగారంలో బిజెపి క్రియాశీల సభ్యత్వాల పై జిల్లా అధ్యక్షుని సమీక్ష



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, నవంబర్ 5 అక్షరం న్యూస్:బిజెపి క్రియాశీల సభ్యత్వాల పై పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ మండలంలోని గంగారం గ్రామంలో సమీక్ష నిర్వహించడం జరిగింది. మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ లో 100 సభ్యత్వాలు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూతుల వారీగా వివరాలు అడిగి తెలుసుకుని 100 సభ్యత్వాలు పూర్తి చేసిన వారు క్రియాశీల సభ్యులుగా సభ్యత్వం తీసుకోవాలని వివరించారు. జాతీయ పార్టీ ఆదేశాల మేరకు క్రియాశీల సభ్యం ఉన్న వారికే పార్టీ పదవులు ఇస్తుంది అని వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, పెద్దపల్లి ప్రబారి ఆరుముల పోశం, పెద్దపల్లి ఇంచార్జ్ పోలసాని సంపత్ రావు,బిజెపి నాయకులు గరిడే కిషన్ కారుపాకల శంకర్,శివరామకృష్ణ,మూస్కె సంపత్, పోగుల శీను కొత్తగట్టు నాగరాజు చిత్రాల రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు తక్షణమే ప్రభుత్వం 12,000 ఆర్థిక సహాయం అందించాలి

నవంబర్ 5 అక్షరం న్యూస్


తెలంగాణ రాష్ట్రం ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమస్యల గురించి రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీ ఆందోల్ మైసమ్మ లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 ఆర్థిక సహాయం ఇస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు అవుతున్న ఇప్పటివరకు ఇచ్చిన హామీ నెరవేర్చలేదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు హామీ వలన ఆటో కార్మికుల మీద ఘోరమైన భారం ఏర్పడింది. దీనివలన ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ప్రభుత్వం తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పాండవ మల్లేష్, ఉపాధ్యక్షులు మానుపాటి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బూడిద ఎట్టయ్య, సహాయ కార్యదర్శి కాసాని కుమార్, కోశాధికారి కోళ్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బండ సంజీవ, రాచకొండ సైదులు, సీనియర్ నాయకులు సభ్యులు దేశట్ల లింగస్వామి, వెంకట్ స్వామి, ఎస్కే గాలిబ్, జె మల్లయ్య, పి చంద్రం, రాఘవేంద్ర, సిహెచ్ స్వామి, కే శ్రీశైలం, బి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరం న్యూస్ కథనానికి స్పందన..



ప్రమాదాలకు నిలయంగా తల్లాడ బస్టాండు ప్రాంతం..





## సూచిక బోర్డులో ఏర్పాటుచేసిన తల్లాడ అధికారులు..

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్)

గత నెల రోజులుగా అక్షరం దినపత్రిక ప్రచురిస్తున్న ప్రమాదాలకు నిలయంగా తల్లాడ బస్టాండ్ ప్రాంతం మారింది. బస్టాండ్ ప్రాంతంలోని ప్రధాన రహదారిలో స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనాలు అతివేగంగా వచ్చి ప్రమాదాలు జరుగుతున్నాయి. కథనానికి స్పందించిన తల్లాడ మండల అధికారులు.

డివెండర్ పై సూచిక బోర్డులనుఏర్పాటుచేసిన అధికారులు.అదేవిధంగా... ప్రాంతంలో కూడాబస్టాండు ప్రాంగణంలో నుండి బస్సులతోపాటు ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వస్తుండటంతో ప్రధాన రహదారి మీద కూడా అతివేగంగా వస్తుండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బస్టాండ్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా బస్టాండ్ లోపలికి వెళ్ళేటప్పుడు సూచిక బోర్డు కూడా లేవు. ఈ నేపథ్యంలో గతంలో ఆ ప్రాంతంలో అనేక ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహనాన్ని అకస్మాత్తుగా బస్సు ఎదురుగా ఢీకొట్టడంతో అతనికి తృటిలో ప్రాణాప్రాయం తప్పింది. ఇలా అనేక ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధించిన ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోవటం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు సూచిక బోర్డులు పెట్టకుండా వదిలేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలంటే ఆ ప్రాంతంలో స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతవాసులు కోరుతున్నారు.

# కొనసాగుతున్న ఏఈఓల నిరసన జ్వాలలు..


- ఏఈఓ లపై కక్షా? సాగు వృద్ధికి పరీక్ష?
- గత 45 రోజులుగా కొనసాగుతున్న ఏఈఓ ల నిరసనలు..
- రాష్ట్రవ్యాప్తంగా 58 మందిపై సస్పెన్షన్ వేటు..
- చర్చల పేరట ఏఈఓల సస్పెన్షన్ ఎత్తివేత పై
- తాత్సారం చేస్తున్న ఉన్నతాధికారులు..





ఖమ్మం/ తల్లాడ నవంబర్ 5 (అక్షరంన్యూస్)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ పంట సర్వే పథకము కారణంగా తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ శాఖలో ఉన్నతాధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు మధ్య చిచ్చు రగులుతూనే ఉంది. అదనపు సిబ్బంది లేకుండా ఒక్కరమే సర్వే చేయలేమంటూ ఒక క్లస్టర్ లోని ఆరుగురు ఏడుగురు చేయవలసిన డిజిటల్ క్రాప్ సర్వే ని ఒక్కరే ఎలా చేయగలుగుతారని అలాగే ఎక్కడో గ్రామాలకు దూరంగా అడవులకు దగ్గరగా జనసంచారం లేని ప్రదేశాలలో ఉండే పంట భూములలో మహిళా ఉద్యోగులు ఎటువంటి తోడు లేకుండా ఒంటరిగా తిరుగుతూ ప్రతి గుంట భూమిలో రైతులు సాగు




చేస్తున్న పంటల వి వ ంా ల న ు నమోదు చేయాలని వ్యవసాయ విస్తరణ అ ధి కా ర ు ల న ు ఆదేశించడంపై ఆ శాఖ ఉన్నతాధికారి పై రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ విస్తరణ అధికారులు మండిపడుతున్నారు. వ్యవసాయ శాఖలో 60% కంటే ఎక్కువగా మహిళా ఏఈఓ లు ఉన్నారని, పంట సర్వేలో భాగంగా తమకు జరగరానిది ఏదైనా జరిగితే తమ కుటుంబాలకు ఉన్నతాధికారులు ఏ విధమైన భరోసా కల్పిస్తారని మహిళా ఉద్యోగులు పలుమార్లు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ సదరు ఉన్నతాధికారి నుండి ఎటువంటి హామీ రాకపోవడంతో గత 45 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఏఈఓ లు శాంతియుత నిరసనలు తెలియజేస్తున్నారు. క్షేత్రస్థాయిలో తమకు ఎదురవుతున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళు తున్నప్పటికీ సమస్యలను పరిష్కరించకపోగా 58 మంది అధికారులపై సస్పెన్షన్ విధించడాన్ని నిరసిస్తూ ఉన్నతాధికారుల ఈ చర్యను "ఏఈఓ ల పై కక్ష నా ..? లేక రాష్ట్రం లో వ్యవసాయ రంగ వృద్ధి కి పరీక్షా?" అని ఉన్నతాధికారులను ప్రశ్నిస్తున్నారు. మహిళా ఉద్యోగుల భద్రత పట్ల వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్య వైఖరి పై రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న మహిళా ఏఈఓ లు మంగళవారం రోజున రైతు నేస్తం కార్యక్రమంలో నేల పై కూర్చొని నిరసనలు తెలుపగా పురుష అధికారులు సైతం వారికి మద్దతుగా నేల పై కూర్చొని నిరసనలు తెలియజేశారు. మహిళా అధికారులు భారీ నిర్జన ప్రదేశాలలో ఒంటరిగా తిరగడం వల్ల తమ మాన ప్రాణాలకు సంభవించే ప్రమాదాల దృష్ట్యా మరియు తమ వ్యక్తిగత భద్రత దృష్ట్యా మాత్రమే తాము డిజిటల్ పంట సర్వే చేపట్టడానికి జంకు తున్నామనీ తెలిపారు. గత ఏడు సంవత్సరాల కాలంలో క్షేత్రస్థాయిలో ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో ప్రతిష్టాత్మక పథకాలను చిత్తశుద్ధితో అమలుపరిచిన తమ సమస్యలను ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా ఈ సందర్భంగా తెలిపారు. గతంలో మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఆలేరు క్లస్టర్ పరిధిలో పనిచేస్తున్న ఒక మహిళా ఉద్యోగిని కంట్లో కారం కొట్టి గుర్తుతెలియని వ్యక్తి బంగారు నగలు దోచుకు వెళ్లిన సంఘటనను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. రైతు వేదికలలో మహిళా ఉద్యోగుల కాలకృత్యాలకు సంబంధించి సరైన ఏర్పాట్లు చేయకపోవడం పై మహిళా ఉద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మహిళా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడానికి సుముఖంగా ఉన్నారని, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రం లో మహిళా ఉద్యోగుల భద్రత విషయంలో తీసుకుంటున్న కట్టుదిట్టమైన చర్యలపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉన్నట్లు ఈ సందర్భంగా మహిళా ఏఈఓ లు ప్రకటించారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించడం తో పాటుగా మహిళా ఏఈఓ ల భద్రత విషయంలో తప్పనిసరిగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని మహిళా ఏఈఓ లు కోరారు. డిజిటల్ పంట సర్వే చేయడం లేదనే కోపంతో రైతుభీమాను సాకుగా చూపి ఆ



కారణంగా సస్పెన్షన్ వేధించిన 58 మంది అధికారులపై ఉన్న సస్పెన్షన్ను తక్షణమే ఎత్తివేయాలని దీనికి నిరసనగా సస్పెండ్ ఏఈఓస్ కి సంఘీభావంగా ఖమ్మం జిల్లాలోని అన్ని మండలాల్లో ఈరోజు రైతు నేస్తం ప్రోగ్రాం లో మీటింగ్ కి నల్ల బ్యాడ్జీలతో కింద కూర్చొని హాజరవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సస్పెండ్ అయిన ఏఈవోల సస్పెన్షన్ ని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

# చిత్రోదయం



## రహుల్ ప్రీత్‌పై దారుణమైన ట్రోలింగ్

రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. కన్నడ మూవీ 'గిల్లి'తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో తొలిసారిగా 'కెరటం'లో నటించింది. వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో మంచి గుర్తింపును సాధించింది. ఆ తర్వాత సూపర్ స్టార్ మహేశ్‌బాబు, మోగా హీరో రామ్‌చరణ్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాల్లో అవకాశాలను దక్కించుకొని.. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో అగ్ర హీరోయిన్‌గా ఎదిగింది. ప్రస్తుతం టాలీవుడ్‌కు దూరమైంది. చివరగా తెలుగులో కొండపొలం మూవీలో నటించింది. ఆ తర్వాత బాలీవుడ్‌లో బిజీగా మారింది. ప్రస్తుతం పెళ్లి చేసుకొని సెటిల్ అయ్యింది. పెళ్లయిన బాలీవుడ్‌లో సినిమాలు చేస్తూ వస్తున్నది. అయితే, ప్రస్తుతం సోషల్ మీడియాలో రకుల్ ప్రీత్ సింగ్‌పై ట్రోలింగ్ జరుగుతున్నది. దీపావళి పండుగ ఫైర్ క్రాకర్స్ గురించి చేసిన వ్యాఖ్యలను పలువురు సోషల్ మీడియాలో ట్రెండింగ్ చేస్తున్నారు. ఇంటర్వ్యూలో ఓ ప్రశ్నకు రకుల్ బదులిస్తూ.. 'దీపావళికి అంతా ఫైర్‌కాకర్స్ కాలుస్తుంటారు. చిన్నప్పుడు దీపావళి పండుగ సమయంలో మా పాప రూ.500 నోట్ ఇచ్చాడు. ఇప్పుడు రూ.500 ఎందుకిస్తున్నారు? అని అడిగాను. ఈ డబ్బుతోనే కదా నువ్వు ఫైర్‌కాకర్స్ కొని కాలుస్తావు. దాంతో ఎంత కాలుష్యమో తెలుసా? అని ప్రశ్నించారు. అదే డబ్బును అవసరం ఉన్న వారికి పేదవారికి ఇవ్వొచ్చుని.. లేకపోతే చాక్‌లెట్స్, ఇంకా ఏమైనా కొని ఇవ్వచ్చుని చెప్పారు. ఆయన చెప్పింది నిజమేనని అనిపించిందని, ఆ సమయంలో 5వ తరగతి చదువుతున్నాను. అప్పటి ఇప్పటి వరకు మళ్లీ బాణాసంచా కాల్చలేదు' అంటూ రకుల్ వివరించింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. పలువురు ఆమెపై ట్రోల్ చేస్తున్నారు. ఓ యూజర్ ఖరీదైన బట్టలు ఎందుకు ధరిస్తున్నారు ? అదే డబ్బును పేదలకు దానం చేస్తారా? అని ఒకరు ప్రశ్నించారు. మరొకరు చికెన్ తినే సమయంలో నోట్లు కూడా తింటారా? మరో యూజర్ కామెంట్ చేశాడు. 'దేవుడికి ధన్యవాదాలు. నా తల్లిదండ్రులు ఇలా కాదు. నా బాల్యాన్ని ఎంజాయ్ చేసేందుకు అనుమతించారు. మంచి చెడులకు మధ్య తేడాను కూడా నేర్పించారు' మరో నెటిజన్ అంటూ స్పందించాడు. ఇదిలా ఉండగా.. రకుల్ ప్రీత్ సింగ్ చివరగా ఇండియన్-2 మూవీలో నటించింది. ప్రస్తుతం, హిందీలో అజయ్ దేవగన్‌తో 'దే దే ప్యార్ దే 2' మూవీలో నటించనున్నది. ఈ మూవీ వచ్చే ఏడాది విడుదల కానున్నది.

## బాక్సాఫీస్‌ను రూల్ చేయబోతున్న విజయ్

**కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ అభిమానులు ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్న సినిమా దళపతి 69. హెచ్ వినోథ్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ప్రేమలు ఫేం మమితా బైజు కీలక పాత్ర పోషిస్తోంది. ఈ మూవీలో ప్రకాశ్ రాజ్, ప్రియమణి, నరేన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, బాబీడియోల్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.**



ఇటీవలే దళపతి 69 కొత్త షెడ్యూల్ షురూ అవగా.. విజయ్‌తోపాటు ప్రధాన తారాగణం పాల్గొంటున్నట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. కాగా ఇప్పుడొక ఆసక్తికర వార్త నెట్టింట వైరల్ అవుతూ.. విజయ్ అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ చిత్రం ఓవర్సీస్ థ్రియాట్రికల్ రైట్స్ భారీ మొత్తానికి అమ్ముడుపోయాయన్న వార్త ఒకటి హాట్ టాపిక్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం రూ.78 కోట్లు పలికాయి. ఈ ధర ది గోల్, లియో చిత్రాల కంటే ఎక్కువ కావడం విశేషం. విజయ్ సినిమాకు క్రేజ్ ఎలా రేంజ్‌లో ఉందో ఈ ఒక్క వార్త చెప్పకనే చెబుతోంది. దళపతి-హెచ్ వినోథ్ కాంబో బాక్సాఫీస్‌ను రూల్ చేయడం పక్కా అని అర్థమవుతోంది. ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రం 2025 దీపావళి కానుకంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో దళపతి 69 చివరి సినిమా కానుందని తెలిసిందే. మరి విజయ్ లాస్ట్ సినిమా ఎలాంటి జోనర్‌లో ఉండబోతుందో అంటూ.. ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## తలైవా కూలీ, ఖైదీ-2 అప్‌డేట్

2025 సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు కూలీ

తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ ఇటీవలే వెట్టైయాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఇక అభిమానులు, మూవీ లవర్స్ ఫోకస్ అంతా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో నటిస్తోన్న కూలీ పైనే ఉంది. తలైవా అభిమానుల కోసం స్టన్నింగ్ వార్త ఒకటి బయటకు వచ్చింది. కూలీ చిత్రాన్ని 2025 వేసవి కానుకగా విడుదల చేయబోతున్నారు. అంతేకాదు మరోవైపు కార్తీతో లోకేశ్ కనగరాజ్ చేయబోతున్న బ్లాక్ బస్టర్ సీక్వెల్ ఖైదీ 2 వచ్చే ఏడాది ఆగస్టు నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది. ఒకేసారి రెండు వార్తలు రావడంతో ఆనందంలో ఎగిరిగంతేస్తున్నారు మూవీ లవర్స్. కూలీ టైటిల్ టీజర్‌లో బంగారంతో డిజైన్ చేసిన ఆయుధాలు, వాచ్ చైన్లతో సూపర్ స్టార్ తలైవా చేస్తున్న స్టైలిష్ ఫైట్ సన్నివేశాలు సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో సాగే కూలీలో సత్యరాజ్, అక్కినేని నాగార్జున, మహేంద్రన్, మంజుమ్మెల్ బాయ్స్ యాక్టర్ సౌబిన్ షాహిర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. కూలీలో రజినీకాంత్ స్మగ్లర్‌గా కనిపించబోతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన రషెస్ చెప్పకనే చెబుతున్నాయి.



## సింహంతో.. నరసింహం


### బాలకృష్ణతో సరదాగా సూర్య ముచ్చట్లు

బాలకృష్ణ హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'అన్‌స్టాపబుల్ టాక్ షో' మూడు సీజన్లు పూర్తి చేసుకున్న నాలుగో సీజన్ నడుస్తోంది. తాజా ఎపిసోడ్‌కి తమిళ స్టార్ సూర్య అతిథిగా హాజరై సందడి చేశారు. తన భార్య జ్యోతిక, తమ్ముడు కార్తి గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. బాలకృష్ణతో సరదాగా మాట్లాడారు. కార్తి తన ఫోన్‌లో సూర్య నంబర్‌ను ఏమని సేవ్ చేసుకుంటారని అడగ్గా.. అది అవుట్ ఆఫ్ సిలబస్ అంటూ నవ్వులు పూయించారు. మొదటి క్రష్ ఎవరో చెప్పాలని కోరగా.. 'వద్దు సర్ ఇంటికి వెళ్లాలి.. గొడవలు అవుతాయని' సరదాగా చెప్పారు. జ్యోతిక లేకుండా తన జీవితాన్ని ఊహించుకోలేనని సూర్య ఎమోషనల్ అయ్యారు. మానవత్వం ఉన్న మనిషిగా నలుగురికి సేవ చేయడంలోనే తనకు ఆనందం ఉందన్నారు. బాలకృష్ణ కార్తికి లైవ్‌లో ఫోన్ చేసి సూర్య గురించి అడగ్గా.. ఒక హీరోయిన్ అంటే సూర్యకు బాగా ఇష్టమని అన్నాడు. దీంతో కార్తిని 'నువ్వు కార్తివి కాదు.. కత్తివి రా' అని సూర్య అన్నారు. ఇక ఈ కార్యక్రమంలో కంగువా టీమ్ కూడా పాల్గొంది. బాబీదేవోల్, దర్శకుడు శివ కూడా బాలకృష్ణతో సరదాగా చిట్‌చాట్ చేశారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. సూర్య హీరోగా శివ దర్శకత్వం వహించిన పీరియాడికల్ డ్రామా కంగువా విడుదలకు సిద్ధమైంది. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై కేఈ జ్ఞానవేల్ రాజా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ నెల 14న సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.




## గేమ్‌ఛేంజర్‌కు డైరెక్టర్ శంకర్ భారీ ప్లాన్


గ్లోబల్ స్టార్ రాంచరణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు సుందరి అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టీజర్ అప్‌డేట్ రానే వచ్చింది. తాజా టాక్ ప్రకారం నవంబర్ 9న గేమ్ ఛేంజర్ టీజర్ లాంచ్ చేయబోతున్నారు. టీజర్ లాంచ్ ఈవెంట్‌ను లక్నోలో నిర్వహించనున్నట్టు టాలీవుడ్ సర్కిల్ టాక్. మొత్తానికి శంకర్ ఈ సారి రూటు మార్చి ఏకంగా నార్తిండియాలో ప్లాన్ చేసి భారీ స్కెచ్ వేశాడని అర్థమవుతోంది. ఈ మూవీని 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తున్నాడు. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ అందిస్తున్న ఈ సినిమాకు ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## ఎనిమిదేళ్ల బాలుడి చేతిలో మోసపోయా


### కోలీవుడ్‌లో యువనటి నివేదా పేతురాజ్


**తాను ఎనిమిదేళ్ళ బాలుడి చేతిలో మోసపోయానని హీరోయిన్ నివేదా పేతురాజ్ వాపోయారు. తన చేతిలో ఉన్న కరెన్సీని బలవంతంగా లాక్కొని పారిపోయాడన్నారు. కోలీవుడ్‌లో యువనటి నివేదా పేతురాజ్ 'ఒరునాల్ కూత్తు', 'పొదువాగ ఎన్‌మనసు', 'టిక్ టిక్ టిక్' వంటి అనేక చిత్రాల్లో నటించిన ఆమె... ఇపుడు చెన్నై నగరంలోనే ఉంటున్నారు. ఈ నేపథ్యంలో అడయార్ ప్రాంతంలో ఒక బాలుడు చేతిలో మోసపోయినట్టు ఆమె వెల్లడించారు. విషయంలోకి వస్తే.. 'అడయార్ సిగ్నెల్ వద్ద ఎనిమిదేళ్ళ బాలుడు డబ్బులు అడిగాడు. ఉచితంగా డబ్బులు ఇచ్చేందుకు నా మనసు అంగీకరించలేదు. దీంతో రూ. 50 విలువైన పుస్తకాన్ని కొనాలని చెప్పడంతో రూ. 100 నోటు తీయగా, ఆ బాలుడు రూ. 500 అడిగాడు. దీంతో పుస్తకాన్ని బాలుడికి తిరిగి ఇచ్చి, నేను ఇచ్చిన రూ.100 నోటు వెనక్కి తీసుకున్నాను. అయితే, ఆ పిల్లవాడు పుస్తకాన్ని కారులో పడేసి... చేతిలోని రూ.వంద నోటు లాక్కొని పారిపోయాడు' అని పేర్కొంది. ఇది చాలా సిగ్నల్స్ వద్ద జరుగుతున్న విషయమే.**



సోషల్ మీడియాలో కూడా ఇలాంటి ఘటనకు సంబంధించిన వీడియోనే ఒకటి వైరల్ అవుతుంటుంది. వాటర్ బాటిల్స్ అమ్మే అతను.. ఒక కారు దగ్గర నిలబడి మూత తీయడానికి ప్రయత్నించగా.. ఆ మూత రాకపోవడంతో, కారులోని యువతి ఆ బాటిల్ తీసుకుని మూత తీసి సదరు వ్యక్తికి ఇవ్వబోగా.. రూ. 20 ఇవ్వాలని అతను చెప్పడంతో చేసేది లేక ఆమె రూ. 20 చెల్లించుకుంటుంది. ఇలాంటి మోసాలు ప్రతి రోజూ చాలా అంటే చాలానే జరుగుతూ ఉంటాయి. ఇప్పుడు నివేదా పేతురాజ్ కూడా అలాంటి మోసానికే గురయింది.

నివేదా పేతురాజ్ విషయానికి వస్తే.. తెలుగు ప్రేక్షకులకూ ఆమె సుపరిచితమే. 'అల వైకుంఠపురములో' చిత్రంలో సుశాంత్‌కి లవర్‌గా ఆమె నటించింది. 'మెంటల్ మదిలో', చిత్రలహరి, పాగల్, దాస్ కా ధమ్కీ' వంటి చిత్రాలలో నటించి తెలుగు ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం ఆమె వెబ్ సిరీస్‌లతో బిజీ నటిగా గడుపుతోంది.





## జోరు తగ్గని త్రిష

### 'థగ్ లైఫ్'లో బిజీబిజీ

త్రిష కథానాయికగా సినిమాల్లో అడుగుపెట్టి 20 ఏళ్లు పైనే అయింది. అయినా తన జోరు ఇప్పటికీ తగ్గలేదు. అందం, అభినయంతో ఇప్పటికీ తన క్రేజ్‌ను అలాగే మెయిన్‌టెన్ చేస్తోంది. ప్రస్తుతం మరో చిత్రంతో ప్రేక్ష కుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. కమల్ హాసన్ కథానాయకుడిగా దర్శకుడు మణిరత్నం తెరకెక్కిస్తున్న చిత్రం 'థగ్ లైఫ్' పాన్ ఇండియా స్థాయిలో రూపొందు తున్న చిత్రమిది. సముద్రపు దొంగల నేపథ్యంలో యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రంలో త్రిషతో ఓ పాట సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు ఇన్‌స్టా వేదికగా చిత్రబృందం వెల్లడించింది. ఇందులో శింబు, జోజు జార్జ్, నాజర్, గౌతమ్ కార్తిక్, పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, అభిరామి, ఐశ్వర్య లక్ష్మి కీలక పాత్రలు పోషి స్తున్నారు. రాజ్‌కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టా కీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నిర్మాణా నంతర పనుల్లో ఉన్న ఈ చిత్రం త్వరలో సినీ ప్రియుల ముందుకు రానుంది. ఈ చిత్రంతోపాటు త్రిష చిరంజీవి హీరోగా నటిస్తున్న 'విశ్వంభర' చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది. వశిష్ట దర్శకత్వంలో యువి. క్రియేషన్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో నిరిస్తోంది. సంక్రాంతికి విడుదల కావలసిన ఈ చిత్రం వాయిదా పడిన సంగతి తెలిసిందే.

# క్రీడోదయం

## సిరీస్‌ను కైవసం చేసుకుంటేనే భారత్ ఫైనల్ కు చేరుకుంటుంది



న్యూజిలాండ్ చేతిలో వరుసగా మూడు టెస్టు మ్యాచ్ ల్లో పరాజయాల కారణంగా ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవాలన్న భారత క్రికెట్ జట్టు ఆశలు దెబ్బ తిన్నాయి. ఇప్పుడు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియాపై తప్పక గెలవాల్సిన అవసరం ఉంది. 4-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంటేనే భారత్ ఫైనల్ కు చేరుకుంటుంది. ఒకవేళ బోర్డర్ గావస్కర్ సిరీస్ లో ఓడితే మాత్రం మిగతా జట్ల ఫలితాలపైనే ఆధారపడాల్సి వస్తోంది.ఆస్ట్రేలియాతో జరిగే బోర్డర్ గావస్కర్ టెస్టు సిరీస్ లో భారత జట్టు ఓడిపోయినా డబ్ల్యూటీసీ ఫైనల్ ఆశలకు తెరపడదు. ఆస్ట్రేలియా చేతిలో భారత్ 2-3తో టెస్టు సిరీస్‌ను కోల్పోయినా %ఔజ% 2023-25లో ఫైనల్‌కు చేరు కోవచ్చు. కివీస్ చేతిలో ఓటమి తర్వాత భారత్ విజయాల శాతం 53.51గా ఉంది. ఇది ప్రస్తుత ఛాంపియన్ ఆస్ట్రే లియా తర్వాత రెండవ స్థానంలో ఉంది.బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమిండియా 4-0తో గెలిస్తే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడకుండా నేరుగా ఫైనల్లోకి ప్రవేశిస్తుంది. లేదంటే మాత్రం న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక జట్ల ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.వచ్చే నెలలో ఇంగ్లండ్ జట్టు న్యూజిలాండ్‌లో పర్యటించనుంది. డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి ఇంగ్లండ్ ఇప్పటికే నిష్క్రమించింది. ఇంగ్లండ్ జట్టు 3-0తో న్యూజిలాండ్‌ను ఓడించినట్లయితే, ఆతిథ్య జట్టు విజయ శాతం గణనీయంగా తగ్గుతుంది. సిరీస్ 1-1తో సమం అయితే భారత్‌కు లాభిస్తుంది. సిరీస్ తర్వాత, న్యూజిలాండ్ విజయాల శాతం 52.38గా ఉంటుంది. న్యూజిలాండ్-ఇంగ్లండ్‌ల మధ్య మూడు టెస్టుల సిరీస్‌తో పాటు, దక్షిణాఫ్రికా-శ్రీలంక మధ్య జరిగే రెండు టెస్టుల సిరీస్‌పై కూడా భారత్ ఆధారపడాల్సి ఉంటుంది.

## టీమిండియాకి శిఖర్ ధావన్ సపోర్ట్



న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో వైట్ వాష్ అయ్యాక టీమిండియా, డబ్ల్యూటీసీ ఫైనల్ చేరేందుకు 8 శాతం మాత్రమే అవకాశం ఉందని క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అంచనా వేశారు. 2017 నుంచి వరుసగా నాలుగు సార్లు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కైవసం చేసుకుంది భారత జట్టు.. 2018-19 ఆస్ట్రేలియా పర్యటనలో ఆసీస్‌ని చిత్తు చేసిన భారత జట్టు, 2020-21 ట్రోఫీలో మొదటి టెస్టు పరాజయం తర్వాత మూడు టెస్టుల్లో రెండింట్లో గెలిచి.. 2-1 తేడాతో సిరీస్ గెలిచింది.. ఆడిలైడ్ టెస్టులో 36/9 స్కోరుతో కుప్పకూలడం, కెప్టెన్ విరాట్ కోహ్లీ వ్యక్తిగత కారణాలతో టూర్ నుంచి వెనక్కి వచ్చేయడంతో భారత జట్టు, 4-0 తేడాతో సిరీస్ ఓడుతుందని అంచనా వేశారు ఆసీస్ మాజీ క్రికెటర్లు. అయితే అజింకా రహానే కెప్టెన్సీలోని భారత జట్టు ఆ అంచనాలను తలకిందులు చేసింది. మెల్‌బోర్న్ టెస్టులో గెలిచి ఊహించని కమ్‌బ్యాక్ ఇచ్చిన భారత్, సిడ్నీ టెస్టుని డ్రా చేసుకుంది. 31 ఏళ్ల తర్వాత గబ్బా కోటను కూల్చి, టెస్టు సిరీస్‌ని కైవసం చేసుకుంది.. 'భారత జట్టుకి ఇంకా సాలిడ్ ఛాన్స్ ఉందని నా గట్టి నమ్మకం. వరుసగా 3 టెస్టులు గెలిస్తే చాలు, ఆస్ట్రేలియా ఛాన్సులు మాయం అవుతాయి. టీమిండియా ఫైనల్ చేరే ఛాన్సులు పెరుగుతాయి. మనం గత రెండు పర్యటనల్లో టెస్టు సిరీస్ గెలిచాం. కాబట్టి అదే ఊపు, అదే కసితో ఆస్ట్రేలియాలో అడుగుపెడితే సిరీస్ గెలవడం, ఫైనల్ చేరడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే టీమిండియాకి పాజిటివ్ థింకింగ్, విన్నింగ్ మైండ్ సెట్ చాలా అవసరం.. ఆస్ట్రేలియాలో అపారమైన అనుభవం ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రిత్ బుమ్రా.. టీమిండియా విజయానికి చాలా అవసరం. గత పర్యటనలో కూడా అజింకా రహానే, ఛతేశ్వర్ పూజారా అనుభవం వల్లే టీమిండియా కమ్‌బ్యాక్ ఇవ్వగలిగింది. కుర్రాళ్లపైన భారం వేయకుండా సీనియర్లు రాణించి, జూనియర్లలో ఉత్సాహం, ఆత్మవిశ్వాసం నింపారు. ఇప్పుడు ఆ బాధ్యత విరాట్, రోహిత్‌లపైనే ఉంది.. యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి కుర్రాళ్లకు అంతర్జాతీయ వేదికలపై అదరగొట్టాలనే కసి ఉంది. శుబ్‌మన్ గిల్, సర్ఫరాజ్ ఖాన్ గత పర్యటనలో రాణించారు. కాబట్టి మనం రెచ్చిపోతే ఎలా ఉంటుందో ప్రపంచానికి చూపించాల్సిన సమయం వచ్చింది.. ' అంటూ కామెంట్ చేశాడు టీమిండియా మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్.. నవంబర్ 22 నుంచి ప్రారంభమయ్యే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం అభిమన్యు ఈశ్వరన్ బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపికయ్యాడు. అలాగే నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా.. ఈ టూర్‌లో టెస్టు ఆరంగ్రేటం చేయబోతున్నారు. వీరితో పాటు ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ తొలిసారి ఆస్ట్రేలియాలో టెస్టు మ్యాచ్ ఆడబోతున్నారు.



## రాహుల్‌కు తుది జట్టులో చోటు దక్కేనా ?



న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ కోల్పోయిన విషయం తెలిసిందే. సొంతగడ్డపై సిరీస్ కోల్పోవడమే కాకుండా.. వైట్ వాష్ ఇవ్వడంతో భారత జట్టుపై విమర్శల వర్షం కురుస్తోంది. కివీస్ టెస్ట్ సిరీస్ ఘోర వైఫల్యం నేపథ్యంలో టీమిండియా మేనేజ్‌మెంట్ దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ క్రమంలో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ముందు టీమ్ మేనేజ్‌మెంట్ కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాటర్లు కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్‌లను వారం ముందుగానే కంగారో గడ్డపైకి పంపనుంది. న్యూజిలాండ్ సిరీస్‌లోని మొదటి టెస్టులో ఆడిన కేఎల్ రాహుల్ పూర్తిగా నిరాశపరిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ కాగా.. రెండో ఇన్నింగ్స్‌లో 12 రన్స్ చేశాడు. గిల్ అందుబాటులోకి రావడం, పేలవ ఫామ్ కారణంగా.. మిగితా రెండు మ్యాచ్‌లకు బెంచ్‌కే పరిమితం అయ్యాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024కి ఎంపికైన రాహుల్.. ప్రాక్టీస్ కోసం ముందుగానే ఆస్ట్రేలియా గడ్డపై అడుగుపెట్టనున్నాడు. నవంబర్ 7 నుంచి ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో రాహుల్ ఆడే అవకాశాలు ఉన్నాయి. ఆస్ట్రేలియాలో 5 టెస్టులు ఆడిన రాహుల్.. 187 పరుగులు మాత్రమే చేశాడు. ప్రస్తుతం తీవ్ర పోటీ ఉన్న నేపథ్యంలో రాహుల్‌కు తుది జట్టులో చోటు దక్కుతుందో లేదో చూడాలి. యువ వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్ తొలిసారి ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నాడు. విదేశీ గడ్డపై ఆడిన అనుభవం జురెల్‌కు లేకపోవడంతో అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు ముందుగానే ఆస్ట్రేలియాకు పంపిస్తోంది. జురెల్ కూడా ఆస్ట్రేలియా-ఎతో జరగనున్న రెండో టెస్టులో ఆడనున్నాడని తెలుస్తోంది. నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా తొలి టెస్టు ఆరంభం కానుంది. ఈ సిరీస్ టీమిండియాకు ఎంతో కీలకం అన్న విషయం తెలిసిందే.

## మైదానంలో పిడుగుపాటు.. ఆటగాడు మృతి

ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా మైదానంలో ఒక్కసారిగా పిడుగు పడింది. దీంతో ఓ ఆటగాడు చనిపోయాడు. అలాగే రిఫరీ సహా పలువురు ఆటగాళు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆటగాళ్లను, రిఫరీని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆదివారం నాడు జరిగిన ఈ ఘటనతో క్రీడా ప్రపంచంలో విషాద ఘటనగా పేర్కోవచ్చు. ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతుండగా.. మైదానంలో ఒక్కసారిగా పిడుగు పడింది. పిడుగు పాటు కారణంగా ఒక ఆటగాడు మరణించాడు. అంతేకాకుండా, రిఫరీ సహా పలువురు ఆటగాళ్లు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆటగాళ్లను, రిఫరీని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషాద ఘటన పెరూలో జరిగింది. నవంబర్ 3న, పెరూలోని చిల్కాలో రెండు దేశీయ క్లబ్‌లు జువెంటుడ్ బెల్లావిస్టా, ఫామిలియా చొక్కా మధ్య మ్యాచ్ జరుగుతోంది. ఈ సమయంలో ఈ ప్రమాదం జరిగింది. మ్యాచ్ ప్రథమార్థం జరుగుతుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ సమయంలో జువెంటుడ్ బెల్లావిస్టా మ్యాచ్‌లో 2-0 ఆధిక్యంలో ఉంది. ఈ సమయంలో వాతావరణం మరింత దిగజారడంతో.. రెఫరీ విజిల్ వేసి గేమ్‌ను నిలిపివేశాడు. అలాగే ఆటగాళ్లను మైదానం వీడాల్సిందిగా కోరారు. ఈ సమయంలో ఆటగాళ్లు వెళ్లిపోతుండగా ఒక్కసారిగా పిడుగు పడింది. ఈ మెరుపు 39 ఏళ్ల ఆటగాడు జోస్ హ్యూగో డి లా క్రూజ్ మెసాపై పడింది. దాంతో అతడు చనిపోయాడు. మెరుపు కారణంగా, రిఫరీతో సహా 5 మంది ఆటగాళ్లు కలిసి మైదానంలో పడిపోయారు. ఈ ప్రమాదంలో 40 ఏళ్ల గోల్ కీపర్ జువాన్ చోకా తీవ్రంగా కాలిపోయాడు. అతని శరీరంపై కాలిన గాయాలున్నాయి. మెరుపు దాడి తర్వాత, మైదానంలో పడిపోయిన ఆటగాళ్లలో ఒకరిద్దరు లేచేందుకు ప్రయత్నించారు. గాయపడిన ఆటగాళ్లంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పిడుగుపాటుకు ఫుట్‌బాల్ క్రీడాకారుడు మృతి చెందడం ఇదే తొలిసారి కాదు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇండోనేషియాలోని పశ్చిమ జావాలోని సిలివాంగి స్టేడియంలో స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్ జరిగింది. అప్పుడు 35 ఏళ్ల సెప్టైన్ రహారాజా అకస్మాత్తుగా పిడుగుపాటు కారణంగా మరణించాడు. దీంతో రహరాజుకు గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## 2036 ఒలింపిక్స్ భారత్‌లో..?

**ప్రపంచంలో అత్యున్నత క్రీడావేదిక "ఒలింపిక్స్"ని భారత్ నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. భారత ఒలింపిక్స్ అసోసియేషన్(ఐఓఏ) 2036లో భారతదేశంలో ఒలింపిక్స్ క్రీడలు నిర్వహించేందుకు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఓసీ)కి అధికారికంగా ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ని పంపింది.**

ఒలింపిక్స్‌ని నిర్వహించేందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. 2036లో పారాలింపిక్స్ క్రీడలు జరుగుతాయని సంబంధిత వర్గాలు తెలిపాయి. 2036లో భారత్ ఒలింపిక్స్, పారాలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వాలనే ప్రధాని నరేంద్రమోడీ కలలకు ఇది అద్దంపడుతోంది. ఒక వేళ ఈ అవకాశం లభిస్తే భారత్‌లో యువత సాధికారత, ఆర్థిక వృద్ధి, సామాజిక పురోగతి పెంపొందించే విషయంలో ప్రయోజనాలను తీసుకురాగలదు. పలు సందర్భాల్లో ఈ క్రీడల నిర్వహణ గురించి ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పారిస్ ఒలింపిక్స్ అథ్లెట్లతో జరిగిన సంభాషణల్లో 2036 ఒలింపిక్స్ నిర్వహణ గురించి మాట్లాడారు. "భారతదేశం 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ విషయంలో, గత ఒలింపిక్స్‌లో ఆడిన అథ్లెట్ల నుండి ఇన్‌పుట్ చాలా ముఖ్యం. మీరందరూ చాలా విషయాలను గమనించి, అనుభవించి ఉంటారు. మేము దీనిని డాక్యుమెంట్ చేసి ప్రభుత్వంతో పంచుకోవాలనుకుంటున్నాము." ప్రధాని అన్నారు.గతేడాది ముంబైలో జరిగిన 141వ %×ూజ% సెషన్‌లో, 140 కోట్ల మంది భారతీయులు క్రీడలను నిర్వహించడానికి కట్టుబడి

### అధికారికంగా బిడ్ చేసిన ప్రభుత్వం



ఉన్నారని పేర్కొన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉందని మోడీ అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల చిరకాల స్వప్నంగా ఆయన అభివర్ణించారు. ఇంటర్నేషనల్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ థామస్ బాచ్ కూడా భారత్ ఆసక్తిని సమర్థించారు. 2036 ఒలింపిక్ క్రీడల్ని నిర్వహించడానికి భారత్‌తో పాటు మరో 10 దేశాలు ఆసక్తి చూపిస్తున్నాయి. మెక్సికో (మెక్సికో సిటీ, గ్వాడలజారా-మాంటెర్రే-టిజువానా), ఇండోనేషియా (నుసంతారా), టర్కీ (ఇస్తాంబుల్), ఇండియా (అహ్మదాబాద్), పోలాండ్ (వార్సా, క్రాకో), ఈజిప్ట్ ( కొత్త అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్), మరియు దక్షిణ కొరియా (సియోల్-ఇంచియాన్) పోటీలో ఉన్నాయి.




## వినాయక్ శుక్లా విధ్వంసం



రోహిత్ శర్మ హిట్‌మ్యాన్‌గా పేరు తెచ్చుకోవడానికి కారణం అతని భారీ సిక్సర్లు అనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, అతని రీసెంట్ ఫామ్ చాలా దారుణంగా పడిపోయింది. సిక్సర్లు కొట్టడంలోనే కాదు.. క్రీజులో నిలవడం కూడా అతనికి కష్టంగా మారింది. రోహిత్ శర్మ వైఫల్యం మధ్య, తన తుఫాను హిట్టింగ్‌తో విధ్వంసం సృష్టించిన ఒక భారతీయ క్రికెటర్ సంచలనంగా మారాడు. ఆసక్తికరమైన విషయమేమిటంటే, ఈ భారత క్రికెటర్ ఇప్పుడు భారత్‌ను వదిలి ఓమన్‌కు ఆడుతున్నాడు. ఈ ఆటగాడు తన ప్రాణాంతక బ్యాటింగ్‌తో టీమ్ ఇండియాకు చాలా నష్టం కలిగించాడు. హాంకాంగ్ ఇంటర్నేషనల్ సిక్స్‌లలో అత్యధిక సిక్సర్లు కొట్టి, అత్యధిక పరుగులు చేసిన రైట్ హ్యాండ్ బ్యాట్స్‌మెన్ వినాయక్ శుక్లా గురించి ఇప్పుడు మాట్లాడుతున్నాం. క్రికెట్ అభిమానులకు వినాయక్ శుక్లా పేరు తెలియదు, కానీ, ఇప్పుడు ఈ ఆటగాడు తన తుఫాను బ్యాటింగ్‌తో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచి, సంచలనంగా మారాడు. వినాయక్ శుక్లా హాంకాంగ్ ఇంటర్నేషనల్ సిక్స్ టోర్నమెంట్‌లో ఆడిన 6 ఇన్నింగ్స్‌ల్లో అత్యధికంగా 275 పరుగులు చేశాడు. ఈ 275 పరుగులు కేవలం 73 బంతుల్లోనే నమోదు కావడం పెద్ద విషయం. శుక్లా సగటు 137.50గా నమోదైంది. అతను 4 మ్యాచ్‌ల్లో అర్ధ సెంచరీలు సాధించాడు. టోర్నమెంట్‌లో అత్యధికంగా 32 సిక్సర్లు, 17 ఫోర్లు కొట్టాడు. వినాయక్ శుక్లా బ్యాటింగ్ స్ట్రైక్ రేట్ 376.71గా నిలిచింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609